# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI,

ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి || గురువారం 27 మార్చి, 2025 || సంపుటి : 04 / సంచిక : 54/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ఆ పోస్టాఫీసు పథకంలో పెట్టుబడితో రాబడి వరదే..




## వ్యసనాలకు తెలంగాణలో తావులేదు..

# తప్పు చేస్తే శిక్ష తప్పదు

- బెట్టింగ్ వ్యవహారాలపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది
- బెట్టింగ్ యాప్స్, ఆన్‌లైన్ యాప్స్‌పై కఠినంగా వ్యవహరించాలి
- స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను వేయాలని నిర్ణయించినట్టు అసెంబ్లీలో వెల్లడి
- రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదు..
- అభివృద్ధి కోసం కలిసి వస్తే అన్ని పార్టీల సలహాలు, సూచనలు తప్పకుండా పాటిస్తాం
- ఎవరైనా ప్రత్యక్షంగా, పరోక్షంగా బెట్టింగ్ యాప్స్ ను ప్రోత్సహించినా,
- నిర్వహణలో భాగస్వాములైనా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది
- పక్క రాష్ట్రాలు, పక్క దేశాల్లో కూడా విచారణ చేయాల్సి ఉంటుంది
- అవసరమైతే చట్ట సవరణ చేసి శిక్షను పెంచాల్సిన అవసరం ఉంది
- ఏ చిన్న సంఘటన జరిగినా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తోంది
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

బెట్టింగ్ వ్యవహారాలపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బెట్టింగ్ యాప్స్, ఆన్‌లైన్ యాప్స్‌పై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించామన్నారు. దీనిపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను వేయాలని నిర్ణయించినట్టు అసెంబ్లీలో వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదన్నారు ముఖ్యమంత్రి. అభివృద్ధి కోసం కలిసి వస్తే అన్ని పార్టీల సలహాలు, సూచనలు తప్పకుండా పాటిస్తామన్నారు.

ఎవరైనా ప్రత్యక్షంగా, పరోక్షంగా బెట్టింగ్ యాప్స్ ను ప్రోత్సహించినా, నిర్వహణలో భాగస్వాములైనా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కేవలం ప్రచారం కల్పించేవారిని విచారించడం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదన్న సీఎం, పక్క రాష్ట్రాలు, పక్క దేశాల్లో కూడా విచారణ చేయాల్సి ఉంటుందన్నారు. అందుకే అవసరమైన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అవసరమైతే చట్ట సవరణ చేసి శిక్షను పెంచాల్సిన అవసరం ..2వ పేజీలో

## కూనంనేని వ్యాఖ్యలపై నవ్వుతూ స్పందించిన...

# సీఎం చంద్రబాబు


**గతంలో చంద్రబాబు ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్నప్పుడు.. ఏ ఇజం లేదు**

**ఇక టూరిజమే ప్రధానం అనేవారు.. ఏ ఇజం లేదంటే అప్పుడు మాకు కోపం వచ్చేది**

**నిజంగా ఖర్చులేని ఇజం ఏదైనా ఉందంటే అది టూరిజమే...: కూనంనేని**

- ఏ ఇజం లేదని నేను అంటే కమ్యూనిస్టులు నాపై విరుచుకుపడ్డారు
- ఇప్పుడు ఖర్చు లేని ఇజం టూరిజమేనని స్టేట్‌మెంట్ ఇచ్చారు
- నా మాటలు, ఆలోచలను అర్థం చేసుకోవడానికి 30 ఏళ్లు పట్టింది
- ఇప్పుడంత సమయం లేదని, త్వరగా ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రజల జీవితాల్లో మార్పులు తేవాలి
- రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు టూరిజం అభివృద్ధికి అనేక అవకాశాలున్నాయి
- కలెక్టర్లు జిల్లాల వారీగా టూరిజం అభివృద్ధి ప్రాజెక్టులపై శ్రద్ధ పెట్టాలి
- స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగి ప్రభుత్వ ఆదాయం కూడా పెరుగుతుంది
- ఎక్కువ ఖర్చు లేకుండా ఉపాధి కల్పించే రంగం టూరిజమే : చంద్రబాబు

2లో



**అమరావతి:** తెలంగాణ అసెంబ్లీలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలను కలెక్టర్ల సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. “గతంలో చంద్రబాబు ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్నప్పుడు.. ఏ ఇజం లేదు, ఇక టూరిజమే ప్రధానం అనేవారు.. ఏ ఇజం లేదంటే అప్పుడు మాకు కోపం వచ్చేది.. కానీ, నిజంగా ఖర్చులేని ఇజం ఏదైనా ఉందంటే అది టూరిజమే” అని కూనంనేని అన్నారు. చంద్రబాబు నాడు చెప్పిన మాటే నిజమంటూ ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలపై సీఎం స్పందించారు. “ఏ ఇజం లేదని నేను అంటే కమ్యూనిస్టులు నాపై విరుచుకుపడ్డారు. ఇప్పుడు ఖర్చు లేని ఇజం టూరిజమేనని స్టేట్‌మెంట్ ఇచ్చారు. నా మాటలు, ఆలోచలను అర్థం చేసుకోవడానికి 30 ఏళ్లు పట్టింది” అని నవ్వుతూ చంద్రబాబు అన్నారు. అయితే..

## వైకాపా హయాంలో మద్యం

# కుంభకోణం..!!

### కీలక నిర్ణయం దిశగా ఏపీ ప్రభుత్వం?

**రూ.4వేల కోట్లకు పైగా విదేశాలకు తరలించారంటూ ఆయన ఆరోపణలు**

**అమరావతి:** వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వ్యవహారాన్ని ఏపీ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. దీనిపై కీలక నిర్ణయం తీసుకునే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో జరిగిన మద్యం కుంభకోణంపై తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు లోక్‌సభలో గళమెత్తిన సంగతి తెలిసిందే. రూ. 4వేల కోట్లకు పైగా విదేశాలకు తరలించారంటూ ఆయన ఆరోపణలు చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో లావు శ్రీకృష్ణదేవరాయలు భేటీ అయ్యారు. తాజాగా సీఎం చంద్రబాబుతో ఆయన సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో మద్యం కుంభకోణంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే అవకాశముందనే చర్చ జరుగుతోంది.

## ఏపీ పాఠశాల విద్యార్థులకు

# అలెర్ట్..!!

..2వ పేజీలో





### ఉచిత గ్యాస్ సిలిండర్ బుకింగ్‌కు..

# మార్చి 31 వరకే గడువు

**మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్న హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం**

**ఇప్పటి వరకూ 98 లక్షల మంది తొలి ఉచిత గ్యాస్ సిలిండర్లను వినియోగించుకున్నాం : మంత్రి నాదెండ్ల మనోహర్**

**‘దీపం 2.0’ పథకం తొలి గ్యాస్ సిలిండర్ కోసం మార్చి 31 వరకే సమయం ఉందని ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.**

‘దీపం 2.0’ పథకం తొలి గ్యాస్ సిలిండర్ కోసం మార్చి 31 వరకే సమయం ఉందని ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని చెప్పారు. ఇప్పటి వరకూ 98 లక్షల మంది తొలి ఉచిత గ్యాస్ సిలిండర్లను వినియోగించుకున్నారని చెప్పారు


## పాస్టర్ ప్రవీణ్‌కుమార్ మృతి.. అన్ని కోణాల్లో విచారణకు..

# సీఎం ఆదేశం

రాజమహేంద్రవరం శివారులో పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతిపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. దీనిపై డీజీపీతో మాట్లాడిన సీఎం.. అన్ని కోణాల్లో విచారణ జరపాలని ఆదేశించారు.

### అన్ని కోణాల్లో విచారణ జరపాలి

- మరోవైపు పాస్టర్ మృతిపై వస్తున్న ఆరోపణలపై హోంమంత్రి అనిత స్పందించారు
- తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్‌కు ఫోన్ చేసి ఆరా తీశారు
- ఘటన జరిగిన ప్రాంతంలో సీసీ టీవీ ఫుటేజీలు పరిశీలించాలి
- తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది
- రహదారి పైనుంచి దిగువకు ప్రమాదవశాత్తు జారిపోయారు...
- వాహనం అతనిపై పడిపోవడంతో బలమైన గాయాలై ఈ ఘటన చోటుచేసుకుంది
- మంగళవారం ఉదయం 9 గంటల వరకు ఎవరూ గమనించలేదు..



**అమరావతి:** రాజమహేంద్రవరం శివారులో పాస్టర్ పగడాల ప్రవీణ్‌కుమార్ మృతిపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. దీనిపై డీజీపీతో మాట్లాడిన సీఎం.. అన్ని కోణాల్లో విచారణ జరపాలని ఆదేశించారు. మరోవైపు పాస్టర్ మృతిపై వస్తున్న ఆరోపణలపై హోంమంత్రి అనిత స్పందించారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్‌కు ఫోన్ చేసి ఆరా తీశారు. ఘటన జరిగిన ప్రాంతంలో సీసీ టీవీ ఫుటేజీలు పరిశీలించాలని ఆదేశించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద రోడ్డు ప్రమాదం జరిగిందని.. ఈ ఘటనలో పాస్టర్ మృతిచెందినట్లు రాజానగరం సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ మంగళవారం తెలిపారు. హైదరాబాద్ నుంచి బుల్లెట్‌పై సోమవారం రాజమహేంద్రవరం బయలుదేరిన ప్రవీణ్‌కుమార్.. అర్ధరాత్రి సమయంలో కొంతమూరు వద్ద ప్రమాదానికి గురయ్యారన్నారు. రహదారి పైనుంచి దిగువకు ప్రమాదవశాత్తు జారిపోయారని, వాహనం అతనిపై పడిపోవడంతో బలమైన గాయాలై ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. మంగళవారం ఉదయం 9 గంటల వరకు ఎవరూ గమనించలేదని చెప్పారు. ప్రవీణ్‌కుమార్ మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ క్రైస్తవ సంఘాల నేతలు రాజమహేంద్రవరం జీజీహెచ్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు విచారణకు ఆదేశించారు.

# ఎస్‌బీఐలో ఈ స్పెషల్ స్కీమ్ గడువు మార్చి 31..

## ఇందులో డిపాజిట్ చేస్తే రూ.20 వేల వడ్డీ!


దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) తన కస్టమర్ల కోసం అనేక రకాల పథకాలను అమలు చేస్తోంది. SBI తన కస్టమర్లకు పొదుపు ఖాతా, కరెంట్ ఖాతా, FD ఖాతా, RD ఖాతా వంటి వివిధ బ్యాంకింగ్ ఉత్పత్తులను అందిస్తుంది. ఎస్‌బీఐ అందిస్తున్న ఈ పథకంపై వినియోగదారులు మంచి రాబడిని పొందుతున్నారు. ఎస్‌బీఐ అమృత్ వృష్టి పథకం కింద తన కస్టమర్లకు FDపై అత్యధిక వడ్డీని ఇస్తుంది.

**SBI అమృత్ వృష్టి FD అంటే ఏమిటి?**

ఎస్‌బీఐ అమృత్ వృష్టి పథకం అనేది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) జులై 15, 2024 నుండి మార్చి 31, 2025 వరకు పరిమిత కాలానికి అందించే ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం

**'అమృత్ వృష్టి' FD పథకం 444 రోజుల్లో మెచ్యూరిటీ**

'అమృత్ వృష్టి' ఎఫ్‌డి పథకం కింద ఎస్‌బిఐ తన కస్టమర్లకు సాధారణ పౌరులకు 7.25 శాతం వడ్డీని, సీనియర్ సిటిజన్లకు 7.75 శాతం వడ్డీని అందిస్తోంది. ఎస్‌బిఐ మరే ఇతర ఎఫ్‌డి పథకంపై కస్టమర్లకు అంత వడ్డీ లభించదు.



ఎస్‌బిఐ 'అమృత్ వృష్టి' ఎఫ్‌డి పథకం కింద మీరు రూ. 3 కోట్ల వరకు డిపాజిట్ చేయవచ్చు. దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకు ఈ ఎఫ్‌డి పథకం 444 రోజుల్లో మెచ్యూరిటీ అవుతుంది. ఆ తర్వాత ఎఫ్‌డి ఖాతాలో జమ చేసిన మొత్తం డబ్బు మీ పొదుపు ఖాతాకు బదిలీ చేయబడుతుంది.

**ఈ పథకం మార్చి 31, 2025న ముగింపు:** ఈ పథకంలో ఒక సీనియర్ సిటిజన్ రూ. 2,00,000 డిపాజిట్ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో అతనికి మొత్తం రూ. 2,19,859 లభిస్తుంది. ఇందులో నికర, స్థిర వడ్డీ రూ. 19,859 ఉంటుంది. అంటే దాదాపు రూ.20 వేల వరకు వడ్డీ అందుకోవచ్చు. మరోవైపు ఒక సాధారణ వ్యక్తి (60 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు) ఈ పథకంలో రూ. 2,00,000 డిపాజిట్ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో అతనికి మొత్తం రూ. 2,18,532 లభిస్తుంది. ఇందులో రూ. 18,532 స్థిర వడ్డీ కూడా ఉంటుంది. ఎస్‌బీఐ అనేది కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో పనిచేసే ప్రభుత్వ బ్యాంకు. అందుకే ఈ పథకంలో మీ డబ్బు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. ఎస్‌బీఐ ఈ ప్రత్యేక ఎఫ్‌డీ పథకం 'అమృత్ వృష్టి' మార్చి 31, 2025న గడువు ముగియనుంది. ఈ లోపు ఈ పథకంలో చేరవచ్చు.

## కూనంనేని వ్యాఖ్యలపై నవ్వుతూ...

# స్పందించిన సీఎం చంద్రబాబు

**(మొదటిపేజి తరువాయి)** ఇప్పుడంత సమయం లేదని, త్వరగా ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రజల జీవితాల్లో మార్పులు తేవాలని సీఎం పేర్కొన్నారు. "రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు టూరిజం అభివృద్ధికి అనేక అవకాశాలున్నాయి. కలెక్టర్లు జిల్లాల వారీగా టూరిజం అభివృద్ధి ప్రాజెక్టులపై శ్రద్ధ పెట్టాలి. తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగి ప్రభుత్వ ఆదాయం కూడా పెరుగుతుంది. ఎక్కువ ఖర్చు లేకుండా ఉపాధి కల్పించే రంగం టూరిజమే" అని చంద్రబాబు పేర్కొన్నారు.

### కామ్రా వ్యాఖ్యలను సమర్థించిన వాళ్ల దుకాణం త్వరలో బంద్: ఏక్‌నాథ్ షిండే

మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేపై వివాదాస్పద వ్యాఖ్యల వ్యవహారంలో కునాల్ కామ్రాకు కష్టాలు రెట్టింపయ్యాయి. విచారణకు హాజరయ్యేందుకు వారం రోజుల సమయం కావాలన్న కామ్రా విజ్ఞప్తిని ముంబై పోలీసులు తోసిపుచ్చారు. తనపై ద్రోహి అన్న ముద్ర వేస్తున్న వాళ్లు సుప్రీంకోర్టు తీర్పును గుర్తుకు తెచ్చుకోవాలన్నారు షిండే. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేపై గద్దార్ వ్యాఖ్యల వివాదంలో కమెడియన్ కునాల్ కామ్రాకు ముంబై పోలీసులు మరోసారి నోటీసులు జారీ చేశారు. విచారణకు వెంటనే హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పోలీసుల విచారణకు హాజరయ్యేందుకు వారం రోజుల గడువు కావాలని కునాల్ కామ్రా కోరారు. అయితే అందుకు పోలీసులు ఒప్పుకోలేదు. మరోవైపు మహారాష్ట్ర అసెంబ్లీలో కునాల్ కామ్రాకు వ్యతిరేకంగా సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు బీజేపీ ఎమ్మెల్యే ప్రవీణ్ దారెకర్. పొలిటికల్ కామెడీ పేరుతో నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మహాయుతి కూటమి ఎమ్మెల్యేలు మండిపడ్డారు. షిండేపై వ్యాఖ్యల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని కునాల్ కామ్రా ప్రకటించారు. ఈ వివాదంపై ఏక్‌నాథ్ షిండే మరోసారి స్పందించారు. అసలైన శివసేన ఎవరిదో సుప్రీంకోర్టు తీర్పులో తేలిపోయిందని , ప్రజా తీర్పు కూడా తనకే అనుకూలంగా వచ్చిందని అన్నారు. అయినప్పటికి ద్రోహి అని పిలవడం దారుణమన్నారు. కునాల్ కామ్రాను సమర్థిస్తున్న ఉద్ధవ్ వర్గం నేతలపై షిండే మండిపడ్డారు. త్వరలోనే పార్టీని మూసుకునే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. కునాల్ కామ్రా లాంటి వ్యక్తులకు సుపారీ ఇచ్చి తనపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. మరోవైపు షిండేపై వ్యాఖ్యల తరువాత కునాల్ కామ్రాకు బెదిరింపులు ఎక్కువైనట్టు తెలుస్తోంది. ఒక్కరోజులో తనకు 500 ఫోన్ కాల్స్ వచ్చాయని , చంపేస్తామని బెదిరిస్తున్నారని కునాల్ కామ్రా తెలిపారు. ఇదిలావుంటే, కునాల్ వ్యాఖ్యలు, పేరడీ పాటపై పెద్ద ఎత్తున దుమారం చెలరేగింది. శివసేన (షిండే వర్గం) నాయకులు ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంతలో, కునాల్ కు సంగీత సంస్థ టి సిరీస్ పెద్ద షాక్ ఇచ్చింది. T సిరీస్ కాపీరైట్ నోటుస్ జారీ చేసింది. దీంతో కునాల్ కొత్త పేరడీ పాట YouTubeలో కనిపించకుండా పోయింది. 'భోలీ సి సూరత్ ఆంఖోన్ మే మస్తీ' పాట కోసం టి-సిరీస్ కామ్రాకు నోటీసు పంపిందని చెబుతున్నారు. దీని తర్వాత కునాల్ అగ్రహం వ్యక్తం చేశారు. T సిరీస్ తోలుబొమ్మగా ఉండటం మానేయాలని సోషల్ మీడియా X లో పోస్ట్ చేశాడు.

## ఆ పోస్టాఫీసు పథకంలో పెట్టుబడితో రాబడి వరదే..

### రూ.2 లక్షల డిపాజిట్ చేస్తే వచ్చే వడ్డీ ఎంతంటే?

భారతదేశంలోని ప్రజలు ఏళ్లు పోస్టాఫీసుల ద్వారా వివిధ సేవలు పొందుతున్నారు. ముఖ్యంగా ఉత్తర ప్రత్యుత్తరాలకే కాకుండా వివిధ పొదుపు పథకాల ద్వారా పోస్టల్ శాఖ తన సేవలను అందిస్తుంది. పోస్టాఫీసుల్లో చాలా పొదుపు పథకాలు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం బ్యాంకింగ్ రంగం అభివృద్ధి చెందడంతో వాటికి తగ్గట్టు పోటీలో ఉండేందుకు పోస్టాఫీసు కూడా వివిధ పొదుపు పథకాలను అందిస్తుంది. ఈ నేపథ్యంలో పోస్టాఫీసు పథకాల్లో అధిక వడ్డీనిచ్చే పథకం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

పోస్ట్ ఆఫీస్ తన కస్టమర్లకు అన్ని బ్యాంకింగ్ సేవలతో పాటు పోస్టల్ సేవలను అందిస్తుంది. పోస్టాఫీసులో పెట్టుబడి పథకాలతో పాటు పొదుపు ఖాతా, రికరింగ్ డిపాజిట్, ఫిక్స్‌డ్ డిపాజిట్ వంటి పొదుపు పథకాల్లో కూడా ఖాతాను తెరవవచ్చు. పోస్టాఫీసులో పొదుపు పథకాల కింద ఖాతా తెరవడం ద్వారా మీరు బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీని పొందడమే కాకుండా మీ డబ్బును కూడా సురక్షితంగా ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.



పోస్టాఫీసుకు సంబంధించిన ఓ పథకంలో మీరు రూ. 2 లక్షలు డిపాజిట్ చేయడం చేస్తే రెండళ్లకు రూ. 29,776 స్థిర వడ్డీని పొందవచ్చు. దేశంలోని అన్ని బ్యాంకులు తమ కస్టమర్ల కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాలను తెరిచినట్లే, పోస్టాఫీస్ కూడా తమ కస్టమర్ల కోసం టైమ్ డిపాజిట్ (టీడీ) ఖాతాలను తెరుస్తుంది. పోస్టాఫీస్‌కు సంబంధించిన టీడీ సరిగ్గా బ్యాంకుల ఎఫ్‌డీ ఖాతా లాంటిది. పోస్టాఫీస్ తన కస్టమర్లకు 1 సంవత్సరం, 2 సంవత్సరాలు, 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల కాలానికి టీడీ ఖాతాలను తెరిచే సౌకర్యాన్ని అందిస్తుంది. కేంద్ర ప్రభుత్వం కింద పనిచేసే పోస్టాఫీస్ టీడీ ఖాతాలపై 6.9 శాతం నుండి 7.5 శాతం వరకు వడ్డీని అందిస్తోంది. పోస్టాఫీసులో 2 సంవత్సరాల టీడీపై 7.0 శాతం వడ్డీని ఇస్తున్నారు. టీడీ ద్వారా మీరు రూ. 2 లక్షలు డిపాజిట్ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో మీకు మొత్తం రూ. 2,29,776 లభిస్తుంది. దేశంలోని ఏ పౌరుడైనా పోస్టాఫీసులోని టీడీ పథకంలో ఖాతాను తెరవవచ్చు. మీరు టీడీ ఖాతాలో కనీసం రూ. 1000 డిపాజిట్ చేయవచ్చు, అయితే దానిలో గరిష్ట డిపాజిట్ పరిమితి లేదు. కస్టమర్ తనకు కావాల్సినంత డబ్బును డిపాజిట్ చేయవచ్చు. పోస్టాఫీసులో 2 సంవత్సరాల టీడీ రూ. 2 లక్షలు డిపాజిట్ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో మీకు మొత్తం రూ. 2,29,776 లభిస్తుంది, ఇందులో రూ. 29,776 నికర, స్థిర వడ్డీ వస్తుంది. మీరు టీడీ ఖాతాను తెరిచిన వెంటనే, మెచ్యూరిటీ సమయంలో మీకు ఎంత డబ్బు వస్తుందో మీకు తెలుస్తుంది. పోస్టాఫీసులో టీడీ ఖాతాను తెరవడానికి ఆ పోస్టాఫీసులోనే పొదుపు ఖాతా ఉండాలి.

## వ్యసనాలకు తెలంగాణలో తావులేదు..

# తప్పు చేస్తే శిక్ష తప్పదు

**(మొదటిపేజి తరువాయి)** ఉందన్నారు. వ్యసనాలకు తెలంగాణలో తావులేదు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని కొందరు మాట్లాడుతున్నారు. ఏ చిన్న సంఘటన జరిగినా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. నడిబజారులో న్యాయవాద దంపతులను నరికి చంపితే ఆనాటి ప్రభుత్వం స్పందించలేదు. ఆనాటి వెటర్నరీ డాక్టర్ అత్యాచార ఘటన విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసన్నారు సీఎం రేవంత్. మహిళలపై జరిగిన అత్యాచారాల్లో 2020 లో దేశంలోనే రాష్ట్రం నాలుగో స్థానంలో ఉందన్నారు. బాధితులపై సానుభూతితో ఉండి, నేరగాళ్లపై కఠినంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. కానీ ఇలాంటి ఆరోపణలు చేసి ప్రభుత్వంపై దురుద్దేశాన్ని ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా శాంతిభద్రతలు క్షీణించాయని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు చేస్తున్న పరిస్థితి ఉంది. రాష్ట్రాన్ని దివాళా తీయించి తెలంగాణ ప్రతిష్టను మసకబార్చేలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు సీఎం. ఈ కుట్రలను తెలంగాణ సమాజం సహించదన్న సీఎం, అధికారం లేకపోతే క్షణం కూడా ఉండలేమన్న తరహాలో వారు వ్యవహరిస్తున్నారన్నారు. ఇది తెలంగాణ సమాజానికి ఏ రకంగా మేలు చేస్తుందని సీఎం ప్రశ్నించారు. 15 నెలలుగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పాలన సాగిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా జానారెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకోండి.. సూచనలు ఇవ్వండి. మీరు హడావిడి చేసినంత మాత్రాన ఎన్నికలు రావని, మళ్లీ రాష్ట్రంలో ఎన్నికలు వచ్చేది 2028లోనే అని సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. బీఆర్ఎస్‌లో అంతర్గత పోటీ రాష్ట్ర ప్రభుత్వానికి తలనొప్పిగా మారుతోందన్నారు. ముఖ్యమంత్రిగా నా దగ్గరకు తీసుకొచ్చిన సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తానన్నారు. గజ్వేల్ శాసనసభ్యుడు వచ్చినా.. ఆ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. మొన్న పద్మారావు గారు తన




నియోజకవర్గంలో సమస్యలపై కలిశారు%ా% వెంటనే ఆదేశాలు ఇచ్చామని గుర్తు చేశారు. మేం మంచిని మంచి అంటాం.. చెడును చెడు అంటాం.. మాకు చెడు ఆలోచనలు లేవని వెల్లడించారు. మమ్మల్ని బదనాం చేస్తే మీరు మంచి వారు కాలేరు.. మేం వివక్ష చూపం.. వివక్ష మా విధానం కాదని ముఖ్యమంత్రి అన్నారు. అడ్డగోలుగా మేం బడ్జెట్ ను ప్రవేశపెట్టలేదన్న ముఖ్యమంత్రి, చేసేదే చెప్తాం.. చెప్పిందే చేస్తాం అనే విధానంతో బడ్జెట్ ప్రవేశపెట్టామన్నారు. 95 శాతం మేం ప్రవేశ పెట్టిన బడ్జెట్ నిజం కాబోతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం భూసేకరణ చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, 25 ఏండ్ల క్రితం బిల్లీరావుకు గచ్చిబౌలిలో భూమిని కేటాయించారన్నారు. ఆ భూమితో సెంట్రల్ యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం లేదని, ఇప్పటి వరకు బిల్లీరావు నుంచి భూమిని వెనక్కు తీసుకోలేదన్నారు సీఎం రేవంత్. ఓపెన్ ఆక్షన్ ద్వారా పెట్టుబడుల కోసం అంతర్జాతీయ సంస్థలకు ఇవ్వాలని ముందుకు వస్తే.. అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులకు తీసుకొచ్చేందుకు అక్కడ విస్తరణ చేయాలనుకుంటున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మించాలా వద్దా? అని హరీష్ రావును సూటిగా అడిగారు సీఎం. రేడియల్ రోడ్లు వేయాలా వద్దా? అభివృద్ధి కోసం భూములు సేకరించాలా వద్దా? ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలా వద్దా? అంటూ సూటిగా ప్రశ్నలు సంధించారు. కొండపోచమ్మ సాగర్ నుంచి ఫామ్ హౌస్‌లకు డైరెక్టు కాలువలు తీసుకెళ్లింది ఎవరు? అని సీఎం ప్రశ్నించారు. ప్రతీది అడ్డుకోవాలనే కుట్ర ఏ రకంగా మంచిదన్నారు. మేం తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని, మొత్తం తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. కుట్రలు, కుతంత్రాలకు, అసెంబ్లీలో మైకును వాడుకుంటామంటే ఒప్పుకోమని సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. అభివృద్ధి, భూసేకరణ విషయంలో మీరు అడ్డుపడకండి.. పరిహారం ఏం ఇవ్వాలో సూచనలు చేయండి అంటూ విపక్షాలను సీఎం కోరారు. ఇది ప్రభుత్వ ఖజానా నుంచి ఇచ్చేదే తప్ప.. ఎవరి ఇంట్లో నుంచి ఇచ్చేది కాదన్నారు. మల్లన్న సాగర్ లో, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో కేసులు వేయించింది వాళ్లే, పార్టీలో చేర్చుకున్నది వాళ్లే అంటూ సీఎం ఎద్దేవా చేశారు. ఆనాడు పార్టీ మారిన వాళ్లు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసినా.. ఉప ఎన్నికలు రాలేదన్నారు. గతంలోనే రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయి? గతంలో ఆచరించిన సంప్రదాయాలనే ఇప్పుడు మనం ఆచరిస్తున్నాం. సభ్యులెవరూ ఆందోళన చెందొద్దు.. ఏ ఉప ఎన్నికలు రావు.. మా దృష్టి ఉప ఎన్నికలపై లేదు. మా దృష్టి రాష్ట్ర అభివృద్ధిపైనే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వానికి సహేతుకమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని ప్రతిపక్షాలను కోరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

## ఏపీ పాఠశాల విద్యార్థులకు అలెర్ట్..!!

వేసవి కాలం వచ్చిందంటే మండే ఎండల కారణంగా... అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యి... ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా చిన్న పిల్లలు ఎండ వేడిమిని తట్టుకోవడంలో ఇబ్బంది పడతారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని రక్షించేందుకు ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ కొత్తగా 'వాటర్ బెల్' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తరచుగా నీరు తాగే అలవాటు పెంచుకోవడంతో పాటు డీహైడ్రేషన్ (నీటి లోపం) సమస్య నుంచి రక్షణ పొందడం లక్ష్యం.

గత వేసవి కాలంలో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వేడి ప్రభావం కనిపించింది. అధిక ఉష్ణోగ్రతల కారణంగా విద్యార్థులు డీహైడ్రేషన్, అలసట, తలనొప్పి, ఒంటినొప్పి వంటి సమస్యలకు



గురయ్యారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎండల వల్ల కలిగే అనారోగ్యాలను నివారించేందుకు పాఠశాలల్లో 'వాటర్ బెల్' కార్యక్రమాన్ని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో భాగంగా క్లాసెస్ మధ్యలో ప్రత్యేక బెల్ మోగించి విద్యార్థులకు నీరు తాగే అవకాశం కల్పించనున్నారు.

**వాటర్ బెల్ ఎలా పనిచేస్తుంది?..** పాఠశాలల్లో ఉదయం 10 గంటలకు మొదటి వాటర్ బెల్ మోగుతుంది. ఈ సమయంలో ఉపాధ్యాయులు తరగతులను కాసేపు ఆపి, విద్యార్థులను నీరు తాగమని ప్రోత్సహిస్తారు. మరోసారి 11 గంటలకు, మూడోసారి మధ్యాహ్నం 12 గంటలకు వాటర్ బెల్ మోగుతుంది. ప్రతి బెల్ తర్వాత విద్యార్థులు నీరు తాగడానికి రెండు మూడు నిమిషాల సమయం ఉంటుంది. ఈ కార్యక్రమం కేవలం విద్యార్థుల కోసం మాత్రమే కాకుండా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది కూడా పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. తగినంత నీరు తాగడం శారీరక ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో అవగాహన కలిగించేందుకు స్కిట్లు, అవగాహన సమావేశాలు నిర్వహించాల్సిందిగా పాఠశాలలకు సూచనలు ఇచ్చారు.

**పాఠశాలలకు ముఖ్యమైన బాధ్యతలు...** వాటర్ బెల్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడం కోసం పాఠశాలలకు కొన్ని ముఖ్యమైన బాధ్యతలు అప్పగించారు. ప్రతి పాఠశాలలో తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలి. అవసరమైన చోట ఆర్.ఓ. ప్లాంట్లు, వాటర్ కూలర్లు లేదా మట్టి కుండలు ఏర్పాటు చేయాలి. నీటి లభ్యతను పర్యవేక్షించి రోజుకు ఒక్కసారి శుభ్రమైన నీటిని నింపడం తప్పనిసరి. ప్రతి తరగతి గదిలో "ప్రతి గంటకోసారి నీరు తాగండి %-% ఆరోగ్యంగా ఉండండి" అనే నినాదాలతో పోస్టర్లు పెట్టాలని సూచించారు. విద్యార్థులు నీటి బాటిళ్లు తెచ్చుకునేందుకు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి. నీటి కొరత లేకుండా నిరంతరం నీరు అందుబాటులో ఉంచే బాధ్యత హెడ్‌మాస్టర్లదే.


**అమలు పర్యవేక్షణ...** ఈ కార్యక్రమం పాఠశాలల్లో సమర్థవంతంగా అమలవుతున్నదో లేదో పర్యవేక్షించేందుకు మండల విద్యాశాఖాధికారులు (%వీజూ%), క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు (%జక్రా%) యాదృచ్ఛిక తనిఖీలు చేపడతారు. పాఠశాల హెడ్‌మాస్టర్లు ప్రతి వారం వాటర్ బెల్ అమలు గురించి నివేదికను సమర్పించాల్సి ఉంటుంది. "విద్యార్థుల ఆరోగ్యం మా ప్రథమ ప్రాధాన్యత. వేసవి కాలంలో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు, నీరు తాగే అలవాటు పెంపొందించేందుకు 'వాటర్ బెల్' అనేది ముఖ్యమైన ముందడుగు," అని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామ రాజు పేర్కొన్నారు. ఈ వేసవిలో విద్యార్థులు వేడికి గురికాకుండా, ఆరోగ్యంగా ఉండేందుకు ఈ 'వాటర్ బెల్' ఒక చిరస్మరణీయమైన కార్యక్రమంగా నిలిచిపోతుందనడంలో సందేహం లేదు.

## గ్యాస్ స్టవ్ విషయంలో జర జాగ్రత్త..

### లేకుంటే ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నట్టే..!

**మన వంటగదిలో స్టవ్ మంట రంగును గమనించడం ఎంతో అవసరం. నీలం రంగు మంట సురక్షితమైన దహనాన్ని సూచిస్తే, నారింజ లేదా పసుపు రంగు గ్యాస్ సరిగ్గా కాలిపోకపోవడాన్ని చూపిస్తుంది. ఇది గ్యాస్ వృథా, ప్రమాదకరమైన వాయువుల విడుదలకు దారి తీస్తుంది. స్టవ్ మంట రంగు మారినప్పుడు వెంటనే జాగ్రత్త పడాలి.**

స్టవ్ మంట రంగుపై శ్రద్ధ పెట్టడం చాలా అవసరం. మన వంటగదిలో ప్రతిరోజూ వాడే స్టవ్ మంట ఎలా వస్తుందో గమనించడం ద్వారా వంట సురక్షితంగా జరుగుతోందా లేదా



అనేది అర్థం చేసుకోవచ్చు. మంట రంగులో వచ్చే మార్పులు గ్యాస్ సరఫరా, దహనం విధానం, ప్రమాదాల సూచనగా ఉంటాయి. అందుకే వంట చేసేటప్పుడు స్టవ్ మంట రంగుపై కాస్త శ్రద్ధ పెట్టాలి. స్టవ్ మంట నీలం రంగులో ఉంటే అది సరిగ్గా కాలుతోందని గ్యాస్ పూర్తిగా దహనం అవుతోందని అర్థం. ఇది వంట సమర్థతను పెంచే మంట. నీలం రంగు మంట వల్ల వంట వేగంగా పూర్తవుతుంది గ్యాస్ వృథా కాకుండా ఉంటుంది. అంతేకాకుండా ఇది ప్రమాదకరమైన కార్బన్ మోనాక్సైడ్ వాయువు విడుదలను కూడా తగ్గిస్తుంది. అయితే స్టవ్ మంట నారింజ లేదా పసుపు రంగులో ఉంటే అది అసంపూర్ణ దహనాన్ని సూచిస్తుంది. అంటే గ్యాస్ పూర్తిగా కాలిపోవడం లేదు. మంట నారింజ రంగులో ఉంటే గ్యాస్ వినియోగం ఎక్కువగా అవుతుంది. స్టవ్ చుట్టూ మసి పేరుకుంటుంది అలాగే గిన్నెలు నల్లబడే అవకాశం ఉంటుంది. పైగా దీనివల్ల హానికరమైన కార్బన్ మోనాక్సైడ్ వాయువు అధికంగా విడుదలై ఆరోగ్యానికి హాని కలిగించే ప్రమాదం ఉంది. సాధారణంగా గాలి సరఫరా సరిగ్గా లేకపోవడం, బర్నర్‌లో దుమ్ము పేరుకుపోవడం వల్ల ఇలా జరుగుతుంది. మరికొన్ని సందర్భాల్లో స్టవ్ మంట బలహీనంగా ఉండొచ్చు. అలా అయితే అది గ్యాస్ సరఫరా సమస్యను సూచిస్తుంది. గ్యాస్ ప్రెషర్ తక్కువగా ఉండడం వల్ల మంట చిన్నదిగా ఉంటే బర్నర్‌లో అడ్డంకులు ఉన్నట్లయితే అది తగినంత వేడి ఉత్పత్తి చేయలేదు. ఇలా జరగడం వల్ల వంట సమర్థత తగ్గుతుంది, ఎక్కువ సమయం పడుతుంది. ఇలాంటి సమస్య వస్తే ముందుగా బర్నర్‌ను శుభ్రం చేయాలి గ్యాస్ కనెక్షన్ సరిచూసుకోవాలి. అయినా మారకపోతే నిపుణుడి సహాయం తీసుకోవడం మంచిది. స్టవ్ ఉపయోగిస్తున్నప్పుడు గ్యాస్ వాసన వస్తే చాలా జాగ్రత్తగా ఉండాలి. అప్పుడు వెంటనే స్టవ్ ఆఫ్ చేసి గదిలో గాలి చొరబడేలా చేయాలి. దీపాలు, ఎలక్ట్రిక్ స్విచ్‌లు ఆన్ చేయకూడదు. స్టవ్ వద్ద ఎక్కడైనా గ్యాస్ లీక్ అవుతుందేమో పరిశీలించి ప్రొఫెషనల్‌ను సంప్రదించడం మంచిది.

### డాక్టర్ పార్థసారథి అసెంబ్లీలో మాట్లాడిన తీరును

# అభినందనలు : జనసేన పార్టీ

**ఆదోని మార్చి (రూరల్ )26 సూర్య న్యూస్ :** పట్టణం లో శాసనసభ్యులు క్యాంపు కార్యాలయం దగ్గరకు వెళ్లి జనసేన బృందం అసెంబ్లీలో మాట్లాడిన తీరును



అభినందించడం జరిగింది. మండల అధ్యక్షులు యం.తాహేర్ వలి సీనియర్ నాయకులు గాజుల రాజశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు ప్రభుత్వం దృష్టికి అసెంబ్లీ సాక్షిగా ఆదోనిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి అన్ని శాఖల మంత్రులకు ప్రతి విషయం పై విద్యా వైద్యం ఉపాధి పరిశ్రమ సాగునీరు తాగునీరు వలసలు కరువు అక్రమ కబ్జాలు ప్రభుత్వం నుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు అనేక సమస్యలను అసెంబ్లీలో ప్రభుత్వానికి వివరించి ఆదోనిని అన్ని రకాలుగా ఆదుకోవాలని ఆదోని పరిస్థితులపై తగిన నిధులు కేటాయించాలని అనేక సంవత్సరాలనుండి ఆదోని వెనుకబడిందని ఇప్పటివరకు గత ప్రభుత్వాలు వివక్షతతో ఆదోని ని పట్టించుకోలేదని మా ప్రజలకు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితులు ఉన్నాయని ప్రతి ఏడాది లక్షల సంఖ్యలో వలస వెళుతున్న పరిస్థితి ఉన్నది పరిశ్రమలు నిర్మించాలి సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాలి వలసలను కరువును అరికట్టాలని కనీస వైద్య సిబ్బంది పరికరాలు లేక కనీస వైద్య సదుపాయాలు కల్పించడానికి తగిన నిధులు సిబ్బంది నియమించి ఆదోని ప్రజలను ఆదుకోవాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా శాసనసభ్యులు ని అభినందించిన జనసేన జనసేన బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదోని నా బాధ్యత నా బాధ్యతగా వివరించడం కాదు సాధించి అభివృద్ధి చేస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ప్రకాష్, ఖాదర్, నవీన్, మౌలా, శ్రీకృష్ణ, భాష, భీమన్న, గౌస్, వీరేష్, గోపాల్, తిమ్మప్ప, వెంకటేష్, గోవిందు, బంగారయ్య, శంకర్, తాయన్న, వీరేష్, ఈరన్న, మేఘనాథ్, రాజు తదితరులు పాల్గొన్నారు.


### నూతన కౌలు రైతుల చట్టం

# తీసుకురావాలి

**కౌలు రైతు సంఘం జిల్లా సమితి డిమాండ్**

**చింతలపూడి మార్చి 26 సూర్య న్యూస్** నూతన కౌలు రైతులు చట్టం తీసుకురావాలని రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా చింతలపూడి మండలం మల్లాయగూడెం,రేచర్ల రైతు






భరోసా కేంద్రాల్లో కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంతా కృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి 9 మాసాలు కావస్తున్న కవులు రైతుల పట్ల నిర్లక్ష్యంగా ఉందని ఇప్పటికే రెండు పంటలు పూర్తయి మరలా జూన్ కి సీజన్ ప్రారంభమవుతున్న ఇప్పటికే కౌలు రైతులు చట్టం పట్ల కూటమి ప్రభుత్వానికి శ్రద్ధ లేదని, కౌలు రైతులను గుర్తించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారో అర్థం కావడం లేదని, మే నెలలో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఇస్తానంటున్న రైతు భరోసా కౌలు రైతులకు ఎగ్గొట్టే విధంగానే రాష్ట్ర ప్రభుత్వ విధానం ఉందని తక్షణం గ్రామాల్లో కౌలు రైతులను గుర్తించి రైతు అంగీకారం లేకుండా గుర్తింపు కార్డు ఇచ్చి వీరికి రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం రైతులకు ఇచ్చే సబ్సిడీలు అన్నీ కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని, ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రేచర్లలో వినతి పత్రం ఇచ్చిన వారిలో తేలే నాగు, బి సత్యనారాయణ సిహెచ్ కృష్ణ మల్లాయగూడెంలో తక్కిలపాటి ప్రసాదరావు,చీకటి సత్యనారాయణ నల్లి రామచంద్రరావు, చీకటి సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

### 2019లో తెదేపా హయాంలోని పెండింగ్ లో ఉన్న

# బిల్లులను చెల్లించండి

**- మైనార్టీ నాయకుల డిమాండ్**

**హొళగుంద మార్చి 26 సూర్య న్యూస్:** 2018-19 సంవత్సరంలో గత తెదేపా ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్లు డ్రైనేజీలు చేపట్టిన వాటికి




పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని మైనారిటీ నాయకులు అబ్దుల్ సుభాన్, ముల్లా మోయిన్, ఖాజా,హేసాన్, వాల్మీకి నాయకులు తోక వెంకటేష్ తదితరులు ఆలూరు పట్టణంలో బుధవారం ఏర్పాటుచేసిన పబ్లిక్ గ్రీవెన్స్ నందు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తెలుగుదేశం హయాంలో 2018 19 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వంలో మాల అభివృద్ధి కోసం ఎస్డిఎఫ్ నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులకు గాను బిల్లులు నేటి వరకు అయినా మంజూరు కాలేదని దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని,వడ్డీలు కట్టలేక, ఆందోళన చెందుతున్నామని వారు ఆవేదనను వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వంలో కూడా ఈ బిల్లుల కోసం ఎన్నో మార్లు ఉన్నతాధికారుల దృష్టికి వినతుల రూపంలో తీసుకువెళ్లామని అయితే వైకాపా ప్రభుత్వం తమ అభ్యర్థనను మాత్రం పట్టించుకోకుండా చేసిందని, ఇప్పటికైనా ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలోని తెలుగుదేశం హయాంలోనైనా పెండింగ్ లో ఉన్న తమ బిల్లులను వెంటనే చెల్లించి కార్యకర్తలకు ఊరట అందించాలని వారు ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ తనయుడు గిరి మల్లేష్ గౌడ్ కు కోరారు. ఇందుకు స్పందించిన ఆయన తమ అభ్యర్థనను అధిష్టానానికి పార్టీ పరంగా పంపించి పెండింగ్లో ఉన్న బిల్లులో వెంటనే మంజూరు అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రికెట్ హోరు..బెట్టింగ్ జోరు..!

**వ్యసనంగా మారిన ఐపీఎల్ బెట్టింగ్...ఈజీ మనీ కోసం యువకుల ఆరాటం...ప్రతీ సంవత్సరం రూ.లక్షల్లో బెట్టింగ్**

**వ్యవహారమంతా ఆన్‌లైన్‌లోనే...పట్టణాలు,పల్లెలు అని తేడా లేకుండా జరుగుతున్న బెట్టింగ్**

**అనంతపురం/యాడికి/గుత్తి/పామిడి బ్యూరో 26 సూర్య న్యూస్ :** క్రికెట్ క్రీడ అంటేనే చిన్నారుల నుంచి యువకుల్లో ఏదో తెలియని జోష్ వస్తోంది. గతంలో క్రికెట్ చూస్తూ ఆటగాళ్లను అనుకరిస్తూ మైదానంలో క్రికెట్ ఆడే యువత ఇప్పుడుకొత్తపంతనుఎంచుకుంటుంది.మైదానంలో ఆడాల్సిన క్రికెట్‌కు ఫుల్‌స్టాప్ పెట్టేసి అరచేతిలో ఉన్న సెల్‌ఫోన్‌లో లేదంటే టీవీల ముందు చేరి బెట్టింగ్ అనే మహమ్మారిని తమ జీవితంలోకి ఆహ్వానించి అటు ఆరోగ్యపరంగా, ఆర్థిక పరంగానే కాకుండా తల్లిదండ్రులను సైతం క్షోభకు గురి చేస్తున్నారు. ప్రతీ సంవత్సరం మార్చి, ఏప్రిల్ వచ్చిందంటే చాలు క్రికెట్ ప్రేమికులకు వినోదాన్ని అందించే ఐపీఎల్ క్రికెట్ ద్వారా యువత పెడతోవ పడుతోంది. ఈజీగా మనీ సంపాదనే ధ్యేయంగా బెట్టింగ్‌వైపు అడుగులేస్తు జేబులను గుల్ల చేసుకుంటున్నారు.గతంలో ముఖ్యమైన పట్టణాల్లోనే పరిమితమైన ఈ వికృత క్రీడ ఇప్పుడు పల్లెలకు కూడా పాకుతోంది. మ్యాచ్ జరిగే సమయంలో యువత చేతిలో డబ్బులు లేకపోతే తల్లిదండ్రులు ప్రేమతో ఇచ్చిన ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్ తాకట్టు పెట్టి, బెట్టింగ్ చేస్తున్నారు. జిల్లాలోని చాలా మండలలు,గ్రామాల్లో ఇదే తంతూ నడుస్తోంది.తాను కట్టిన జట్టు, ప్లేయర్‌లో గెలవాలనే ఆకాంక్షతో చదువులను సైతం పక్కన పెట్టి టీవీలకు లేదంటే సెల్‌ఫోన్‌లకు అతుక్కుపోతున్నారు. తీరా ఆ ప్లేయర్ గెలువకపోతే ఒత్తిడికి గురి అయి మద్యం తాగుతూ వికృత చేష్టలు చేస్తున్నారు. అప్పుచేసి బెట్టింగ్‌లు పెట్టి ఒక వేళ డబ్బులు పోగొట్టుకుంటే వాటిని ఎలా తీర్చాలో తెలియక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా గతంలో ఉన్నాయి.కాగా ఈ వ్యవహారమంతా ఆన్‌లైన్‌లో సాగుతుండడంతో విషయం బయటకు పొక్కడం లేదు. ముఖ్యంగా ఈ వ్యవహారాన్ని అడ్డుకుందామని పోలిసులు ప్రయత్నించినా, చిన్న సాక్ష్యం కూడా దొరకడం లేదని



చెప్పవచ్చు. ఏ పది మంది యువకులు కలిసినా ఐపీఎల్‌కు సంబంధించిన విషయాలు మాట్లాడుకోవడమే తప్ప వేరే విషయాలను చర్చించకపోవడం గమనార్హం.

**రేటింగ్సే బెట్టింగ్‌కు ఆధారం:-** మ్యాచ్‌లో పాల్గొంటున్న జట్లకు రేటింగ్స్‌ను, బలాబలాలను బుకీలు ఇస్తున్నారు. బలంగా ఉన్న జట్టుకు తక్కువ రేటింగ్, బలహీన జట్టుకు ఎక్కువ రేటింగ్‌ను ఇస్తూ యువత జీవితాలతో బుకీలు ఆటలు ఆడుకుంటున్నారు. గత రెండు సంవత్సరాల వరకు కేవలం పట్టణ ప్రాంతాల్లోనే ఉండే ఈ బెట్టింగ్ ఇప్పుడు పల్లెలకు పాకింది. బెట్టింగ్‌లో కోల్పోయిన వస్తువులను వెనక్కి తీసుకురాలేక, ఇంట్లో నిజాన్ని చెప్పలేక నరకయాతన అనుభవిస్తున్నారు.

**వ్యవహారమంతా ఆన్‌లైన్‌లోనే..:-** డిజిటల్ సేవలను మంచి పనులకు ఉపయోగించుకోవల్సింది పోయి చెడు మార్గానికి వినియోగించుకునేందుకే యువత మొగ్గు చూపుతోంది. మ్యాచ్‌కు సంబంధించిన ప్రతీ వ్యవహారం అంతా వాట్సప్, హైక్, మెసెంజర్‌ల రూపంలో ఆన్‌లైన్‌లోనే సాగుతోంది.




మ్యాచ్ ప్రారంభమైన 20 నిమిషాల ముందే ఆయా జట్ల బలాబలాలపై రేటింగ్స్‌పై కాసేందుకు బుకీలకు సంబంధించిన ఏజెంట్లు యువతకు విషయాన్ని చేరవేస్తున్నారు. దీంతో యువత చిల్లిగవ్వ లేకపోయినా అప్పుగానో, వస్తువులు తాకట్టు పెట్టో డబ్బును బెట్టింగ్‌లో పెడుతున్నారు. పందెంలో గెలిచినా ఓడినా సరే డబ్బు కూడా ఆన్‌లైన్‌లోనే బదిలీ అవుతోంది. ముఖ్యంగా ఆన్‌లైన్ సర్వీస్‌లు అయిన గూగుల్‌పే, పేటీఎం, ఫోన్‌పే యాప్‌ల నుంచి నగదును ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. క్యాష్‌లెస్‌గా ఈ వ్యవహారం జరుగుతుండడంతో ఎక్కడ ఏ చిన్న అనుమానం రాకుండా గుట్టుగా వ్యవహారం కొనసాగుతోంది.కాగా పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేస్తే ఇలాంటి బుకీల ఆటలు కట్టించడం పోలీసులకు కష్టమేమీ కాదని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

### 48వ డివిజన్ లో రంజాన్ తోఫా పంపిణీ చేసిన

# మాజీ మంత్రి వెల్లంపల్లి

**విజయవాడ మార్చి 26 సూర్య న్యూస్ :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లోని స్థానిక 48 డివిజన్ మోతి మసీద్ ప్రాంగణంలో గల షాదీఖానా లో బుధవారం నాడు వైసిపి



నాయకులు షేక్ మహారాజ్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు నజీర్ మౌలానా చే నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని అనంతరం ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోఫాని పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైయస్ ఆర్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పూనూరు గౌతమ్ రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ షేక్ గౌస్ మొహిద్దీన్, దుర్గ గుడి మాజీ చైర్మన్ కర్నాటి రాంబాబు, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు మహ్మద్ అన్వర్, రషీద్, యుసుబ్, సమీర్, ఖాజా, ఉస్మాన్, వలి, వైసిపి నాయకులు పిళ్ల సూరి బాబు (జగ్గు), అయితా కిశోర్, చిచ్చా తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ భూముల ఆక్రమణ దారుల పై వాల్టా ఆక్ట్ ప్రకారం

# చర్యలు తీసుకోండి- కార్డ్స్ సంస్థ

**చౌడేపల్లి మార్చి26 సూర్య న్యూస్ :** మండలంలో ఎక్కడ చూసినా ప్రభుత్వ భూములను అనగా వాగులను,వంకలను ఆక్రమించుకుంటున్నారు.అలాగే గుట్టలను సైతం



ఆక్రమించుకొని, చదును చేస్తున్నారు. ఇటువంటి వారి పై వాల్దా ఆక్ట్ ప్రకారం చర్యలు ఎందుకు తీసుకోలేదు. వెంటనే ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారి పై వాల్దా ఆక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయగలరు. మండలంలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయో,వాటి వివరాలు గ్రామ సచివాలయాలలో తెలియజేయాలి.అలాగే మండలం లో చాలా చోట్ల అసైన్మెంట్ భూములలు ఒకరి పేరున గల భూములు మరి ఒకరి పేరున మార్చడం జరిగింది.ఏ చట్టం ప్రకారం మార్చినారో తెల్పగలరు.అంతే కాకుండా అసైన్మెంట్ భూములను ఒకరి పేరున గలవి రద్దుపరచి,అనాధీనం చేసి ఇంకొక్కరి పేరున పట్టాలు ఇవ్వాల్సి ఉండగా ఎటువంటి నోటీసులు పట్టాదారు కు ఇవ్వకుండా రద్దుపరచిన భూముల పై వెంటనే చర్యలు తీసుకోవాలని సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు ఉత్తరాది హరిప్రసాద్ తాహశిల్దార్ ను కలసి వినతిపత్రం సమర్పించారు.

# అన్నదాతను కన్నీళ్లు పెట్టిస్తున్న మిర్చి ధర


**రెట్టింపైన పెట్టుబడి ఖర్చులు....గిట్టుబాటు ధర లేక లబోదిబోమంటున్న రైతన్నలు**

**కిందటేడాది మిర్చి క్వింటాలు ధర రూ.20 వేల నుంచి రూ. 24వేల వరకు పలికిన ధర**

**రూ. 20 వేలు పైనే ధర చిక్కితేగాని రైతు గట్టెక్కే పరిస్థితి లేదు**

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని రైతులు వేడుకోలు....గుంటూరు మిర్చి యార్డులో మిర్చి రైతుల ఆందోళన**

**ఆలూరు (రూరల్) మార్చి 26 సూర్య న్యూస్:** కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గం నందు ఆలూరు ,హొళగుంద,హాలహర్వి,చిప్పగిరి ఆస్పరి తదితర మండలాల్లో అత్యధికంగా మిర్చి పంటలను ఈసారి



రైతులు సాగు చేశారు. ఈసారి మిర్చి ధరలు భారీగా పతనం కావడంతో అన్నదాతలు ఆశలన్నీ నిరాశగానే మిగిలాయి. ఒక ఎకరాకు మిర్చి పంటకు లక్ష రూపాయల పైమాటే పెట్టుబడి పెట్టిన కూడా, పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రావడం లేదంటూ అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం మిర్చి ధరలు భారీగా తగ్గడంతో పెట్టిన పెట్టుబడులకు, కూలీలకు కూడా సరిపడ డబ్బులు రావడం లేదంటూ అన్నదాతలు ఆరోపిస్తున్నారు. పండించిన మిర్చి పంటను ఎక్కడన్నా రైతులు అమ్మడానికి వెళితే అక్కడ దళారీలు, కమిషన్ ఏజెంట్లు కుమ్మక్కై అన్నదాతలు పండించిన మిర్చి పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా ఒక క్వింటాలు కేవలం ఎనిమిది వేల రూపాయల నుండి 12 వేల రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పండించిన మిర్చి పంటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన మిర్చి పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించకుండా అన్నదాతలను కాపాడటంలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. ఆరుగాలం కష్టపడి పండించడం మిర్చి పంటను వ్యవసాయ మార్కెట్ యార్డులో అమ్మబోతే అరివి కొనబోతే కొరివి... అన్న చందంగా గుంటూరు మార్కెట్ యార్డులో కమిషన్ ఏజెంట్లు, మార్కెట్ యార్డ్ దళారీలు



వ్యవహరిస్తూ, అక్కడ వారు ఆడిందే ఆట, పాడిందే పాట అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నదాతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన మిర్చి పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించకుండా చాలా మొండి వైఖరిని అవలంబిస్తూ అన్నదాతలు ఆత్మహత్యలకు,బలవంత మరణాలకు పాల్పడే విధంగా వ్యవహరిస్తుందని అన్నదాతలు, రైతు కూలీ సంఘం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. కోత కోసిన మిర్చి పంటను మార్కెట్లో అమ్మితే చాలా దారుణంగా కొనుగోలు చేయడంతో, చేసేదేమీ లేక అన్నదాతలు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాకపోవడంతో అన్నదాతలకు ఆత్మహత్యలే శరన్యమని భావించి బల్వాన్ మరణాలకు పాల్పడుతున్నారని అన్నదాతలు, రైతు కూలీ సంఘంనాయకులు, ప్రజా సంఘాల నాయకులుతీవ్రంగాఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆరుగాలం కష్టపడి పండించిన మిర్చి పంటకు ప్రభుత్వం వెంటనే మద్దతు ధరను కల్పించి ఒక క్వింటానికి మిర్చి ధర 20వేల రూపాయలు ప్రభుత్వం మద్దతు ధరకు కొనే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నదాతలు, రైతు కూలీ సంఘం నాయకులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. అన్నదాతలు పండించిన ప్రతి ఒక్క పంటకు ప్రభుత్వాలు మద్దతు ధరను కల్పించి ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా భారీగా నష్టపోయిన మిర్చి



పంటల రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకునీ తక్షణ సహాయం క్రింద వెంటనే నష్టపరిహారాన్ని చెల్లించాలని అన్నదాతలు మహిళలు, ప్రజా సంఘాల నాయకులు, రైతుకూలీ సంఘం నాయకులు కోరుతున్నారు.

**గుంటూరులోని మిర్చి యార్డు వద్ద రైతుల ఆందోళన..**

రాష్ట్రంలోనే వివిధ ప్రాంతాల నుండి పెద్ద మొత్తంలో మిర్చి రైతులు తాము పండించిన ఆరుగాలం మిర్చి పంటను గుంటూరు మిర్చి యార్డుకు తరలిస్తుంటారు. బుధవారం గుంటూరు నందు మిర్చి యార్డులో రైతులు పెద్ద మొత్తంమీద ఆందోళన చేపడుతూ యార్డు బయట బయటాయించి ఆందోళనకు దిగారు. అంతేకాకుండా సుదూర ప్రాంతాల నుండి వచ్చిన రైతన్నలకు యార్డులోని కమిషన్ ఏజెంట్లు, దళారులు, అడ్డుపడి మరి వారి పంటకు అంతంతమాత్రంగా రేటును కేటాయించి రైతుల నుండి అందిన కాటికి దోచుకుంటున్నారని మిర్చి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను అందించి మిర్చి రైతులను ఆదుకోవాలని వారు కోరారు.


సూర్య

గురువారం 27 మార్చి, 2025

# ఎంపీపీ ఉప ఎన్నిక కు ఏర్పాట్లు పూర్తి

**ఎన్నికల అధికారి పి.అజయ్ కుమార్**

**తుగ్గలి మార్చి 26 సూర్య న్యూస్ :** ఎంపీపీ ఉప ఎన్నిక కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హెచ్. ఎన్. ఎస్. ప్రాజెక్టు భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎన్నికల అధికారి పి .అజయ్ కుమార్ తెలిపారు.



బుధవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గురువారం ఉదయం 11.00 గంటల కు ఎంపీపీ ఉపఎన్నిక పై ఎంపీటీసీ ల తో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ ని ఎన్నుకోవడానికి ఎన్నిక జరుగుతుందన్నారు. ఎంపీపీ స్థానం బిసి మహిళకు కేటాయించడం జరిగిందని, అందువల్ల ఎంపీపీ కు పోటీ చేసేందుకు బీసీ మహిళలు మాత్రమే అర్హులన్నారు. ఒకవేళ ఈ సమావేశానికి ఎంపీటీసీల కోరం లేకపోతే 11.00 గంటలకు జరగవలసిన సమావేశాన్ని మధ్యాహ్నం 12.00 గంటల వరకు పొడిగించడం జరుగుతుందన్నారు. అటు తర్వాత కూడా కోరము లేకపోతే శుక్రవారం కి వాయిదా వేయడం జరుగుతుందన్నారు. శుక్రవారం కూడా కోరం లేకపోతే రాష్ట్ర ఎన్నికల అధికారికి నివేదిక పంపుతామని, మరల అక్కడి నుండి అనుమతి వచ్చిన తర్వాత ఎంపీపీ ఉప ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వమోహన్, జూనియర్ అసిస్టెంట్ రామబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

### నీటి సంఘాల ప్రతినిధులకు పది లక్షల రూపాయల ఎస్టిమేట్ వరకు నామినేషనపై పనులు చేసుకొనుటకు అనుమతి ఇచ్చిన

# ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ**

**విజయవాడ మార్చి 26 సూర్య న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి 13 జిల్లాల్లో వివిధ ప్రాజెక్టుల క్రింద ఉన్న సాగునీటి సంఘాల ప్రతినిధులు నామినేషనపై పనులు




చేసుకొనుటకు గతంలో ఉన్న రు.5 లక్షల పరిమితిని రు.10 లక్షల వరకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ఎన్.డి.ఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే విషయమై బుధవారం సాయంత్రం విజయవాడలోని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు పూర్తి వివరాలతో పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ దిశ నిర్దేశంతో రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 49 వేల మంది రైతు ప్రతినిధులకు ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులుగా, 6వేల మందిని సాగునీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులుగా, 245 మందిని డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లుగా, 56 మందిని ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ లుగా రైతులకు సేవ చేసే అవకాశం కల్పించారని, మొట్టమొదటిగా 2007 లో జి.ఓ.ఎం.ఎస్ నెం.46 ద్వారా సాగునీటి సంఘాల ప్రతినిధులు రు.5 లక్షల ఎస్టిమేట్ వరకు పనిచేయుటకు అవకాశం కల్పించగా, ప్రస్తుతం ఎన్.డి.ఏ ప్రభుత్వం సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ విజ్ఞప్తి మేరకు ఈ పరిమితిని రు.10 లక్షల వరకు పెంచుతూ జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ద్వారా మెమో జారీచేయటం హర్షణీయమని 'ఆళ్ళ' తెలిపారు. ఈ మెమోద్వారా సాగునీటి సంఘాల ప్రతినిధులు వివిధ ప్రాజెక్టుల్లో కాలువలు పూడికతీత, కట్టలు బలపరచటం, రివిట్మెంట్, షట్టర్లు, గేట్లు మరమ్మత్తులు, జీప్ ట్రాక్ ల నిర్మాణం తదితర చిన్న పనులు చేసుకొని కాలువల నీటి నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకొనుటకు అవకాశం ఏర్పడిందని, ఆయకట్టుదారులకు ఎంతో ఉపయోగకరమైన ఈ మెమో జారీ చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడుకు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### భవన నిర్మాణ కార్మికుల సమస్యల పై జరగబోవు

# రాష్ట్ర సదస్సును జయప్రదం చెయ్యండి


**గోరంట్ల మార్చి 26 సూర్య న్యూస్ :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఈనెల 28వ తేదీన విజయవాడలో జరగబోవు రాష్ట్ర సదస్సులో కార్మికులంతా పాల్గొని జయప్రదం



చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కార్మికుల కు ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలన్నారు. బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ను పునరుద్ధరించి పెండింగ్ లో వున్న క్లైమ్ లకు నగదు చెల్లించాలని డిమాండ్ చేసారు. నిర్మాణ రంగం లో వాడే ముడిసరుకుల ధరలు తగ్గించాలనీ, ఇతర న్యాయ మైన సమస్యలు పరిష్కారం కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో 28 వ తేదీ న విజయవాడలో జరుగుతున్న రాష్ట్ర సదస్సులో కార్మికులందరు పాల్గొని జయప్రదం చెయ్యాలనీ కోరారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేష్ ,మండల అధ్యక్షులు ముద్దల వెంకటరమణ, కార్యదర్శి బాబ్జాన్ ,కోశాధికారి మహబూబ్ బాషా, పెయింటర్ సంఘం నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే బోయకొండ గంగమ్మ హుండీ లెక్కింపు

**చౌడేపల్లి మార్చి 26సూర్య న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం ,భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి



,అమ్మలగన్న అమ్మ ,బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు హుండీలెక్కింపు గురువారం జరుగునని ఆలయ కార్యనిర్వాహణా ధికారి మరియు ఉప కమీషనర్ ఏకాంబరం ఒక ప్రకటన లో తెలియజేశారు. అమ్మవారి హుండీ తో పాటు గా రణబేరి గంగమ్మ దేవస్థనం హుండీ లెక్కింపు కూడా జరుగునని ఈ కార్యక్రమం లో దేవాదాయ శాఖ అధికారులు, బ్యాంకు సిబ్బంది,పోలీసులు,ఆలయ సిబ్బంది పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు.


### రాష్ట్ర చరిత్రలో మొదటి సారి మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా

# అన్ని రకాల సమస్యల పరిష్కారం

**ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ మరియు యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్**

**ఆలూరు (రూరల్) మార్చి 26 సూర్య న్యూస్:** రాష్ట్ర చరిత్రలోనే మొదటిసారిగా మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు ఎంతో దోహదపడుతోందని ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్లు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆలూరు పట్టణంలోని తెదేపా క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ మీకోసం పరిష్కార వేదిక ప్రాముఖ్యతను వివరించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ప్రజలు మారు మూల గ్రామాల నుండి వచ్చి అధికారులకు తమ సమస్యలపై అర్జీలను ఇచ్చేందుకు వ్యయప్రయాసలకు గురవుతున్నారని తెలుసుకొని అర్జీ దారుడు ఇచ్చిన అర్జీని పరిష్కరించవలసిన అధికారికి పంపిన తరువాత 7 రోజుల నుండి 10 రోజుల లోపు ఆయా అర్జీలని వారు పరిష్కరించుటకు 3 నెలలు నుండి 6 నెలల సమయం పడుతున్నదని అర్జీదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పదే పదే తిరుగుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ వారికి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో సీఎం నారా చంద్రబాబు





నాయుడు అదేశాల మేరకు ప్రజా సమస్యలను అధికారులు తెలుసుకొనుట మరియు పరిష్కరించుటలో సమస్యగా ఉన్న ఈ పద్ధతిని మార్చుటకు ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కరించబడాలంటూ మరియు ప్రజా సమస్యల పై ప్రభుత్వ అధికారులకు బాధ్యత పెరగాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మొదటి సారిగా రాష్ట్ర స్థాయి నుండి మండల స్థాయి మరియు గ్రామ స్థాయి అధికారుల వరకు అనుసంధానం చేస్తూ ప్రజల నుండి స్వీకరించే అర్జీలను ఆన్ లైనులో కంప్యూటరీకరించే కార్యక్రమమైన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ' మీకోసం ' ఏర్పాటుచేసి ప్రజల నుండి వచ్చే అర్జీ వివరములు, వాటి స్థితి మరియు పరిష్కార వివరములు సంక్షిప్త సందేశాలు మరియు ఆన్ లైన్ ద్వారా తెలుసుకొని సత్వర పరిష్కారం నిర్వహించడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని టీడీపీ ఇంచార్జ్ ప్రజా సమస్యలు తెల్సుకొని వాటిని పరిష్కరించే విధంగా ప్రజా వేదికగా ముందుకుపోతు న్నామంటూ మీడియా వేదికగా ప్రజలకు వివరించారు. అంతేకాకుండా మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు ఎలాంటి సమస్యకైనా పరిష్కారం ఇచ్చే విధంగా తాము చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. అంతేకాకుండా తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ సైతం మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ ను ప్రతి బుధవారం ఈ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు.

### అక్రమంగా కాలువ కట్ట మట్టిని

# తరలిస్తున్న స్థానికులు..!

**గన్నవరం మార్చి 26 సూర్య న్యూస్.** బాపులపాడు మండలం రేమల్లి గ్రామంలో పోలవరం కాలువ కట్ట మట్టి అక్రమంగా తరలిస్తున్నారని స్థానికులు స్థానిక తాసిల్దారు వారికి



సమాచారం అందించగా వెంటనే స్పందించిన తాసిల్దార్ రెమల్లి విఆర్వోని ఘటన స్థలానికి పంపించి వాహనాలను సీజ్ చేయమని చెప్పడం జరిగింది. ఘటన స్థలానికి చేరుకున్న విఆర్ఓ సంఘటన స్థలంలో ఉన్న జెసిపి తో మట్టి తవ్వకం నిలుపుదల చేసి బాపులపాడు తాసిల్దారు వారికి సమాచారం అందించగా ఉద్యోగ పనిమీద నూజివీడులో ఉన్న తాసిల్దార్ వాహనానీ సీజ్ చేసి తాసిల్దార్ కార్యాలయం కి తరలించమని చెప్పారు. అక్రమ మట్టి తరలింపుదారులు మేము గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తాలూకా మనుషులము వారితో మాట్లాడుకుంటాము మీరు వెళ్లిపోండి అని విఆర్ఓ కి చెప్పడంతో వెనుతిరిగిన విఆర్వో అక్కడే ఉండి అన్ని చూస్తున్న స్థానికులు పార్టీలు మారినా మనుషులు మారలేదు అంటూ వైసీపీలో అక్రమ మట్టి తోలకాలు చేసిన వారే ఇప్పుడు టిడిపిలో ఆ వ్యక్తులే మట్టి తోలకాలు జరుపుతున్నారంటూ విమర్శలు కురుపిస్తున్నారు. అందరూ అవకాశవాదులేనని ఎవరి స్వార్థం కోసం వారు ఎదుటివారిపై బురద జిమ్ముతున్నారే తప్ప నిస్వార్థంగా ప్రజల కోసం సేవ చేయడానికి రాజకీయాల్లోకి ఎవరూ రావడంలేదని అసహన వ్యక్తం చేస్తున్నారు.

### సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో...

# స్థానిక సమస్యలపై ధర్నా

**కౌతాళం మార్చి 26 సూర్యన్యూస్:** మండలం లో చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో సి పి ఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేయడం అయినది. ఈ యొక్క సర్వేలో ప్రజలు మా దృష్టికి కొన్ని సమస్యలు తెలపడం జరిగినది.




కావున కౌతాళం మండల కేంద్రం లో రెండు రోజులకు ఒకసారి తాగు నీరు వదలాలి మరియు పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లించాలిఅదే విధంగా మండలానికి అను సంధానంగా ఉన్న కొన్ని గ్రామాల రోడ్లు బాగు చేయాలని తెలపడం జరిగింది. మరియుఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే.మల్లయ్య మాట్లాడుతూకౌతాళంలో రాజనగర్ దగ్గర ఎస్ ఎస్ ట్యాంక్ ఉన్నది .ఆ ట్యాంకు నుంచి 5 నుంచి6 గ్రామాలకు నీళ్లు ఒకే మోటార్ సహాయంతో సప్లై చేయడం వల్ల అన్ని గ్రామాలకు నీటి సమస్య ఏర్పడినది. అదేవిధంగా కౌతాళం కు అయితే 12 నుంచి13 రోజులకు ఒకసారి నీళ్లు వదలడం వల్ల ఆ నీళ్లు ఇంట్లో నిల్వ వల్ల పాకర పట్టి, పురుగులు పడిన నీళ్లు తాగడం వల్ల రోగాలు వస్తున్నాయి అని తెలిపారు . మరియు కౌతాళం గ్రామానికి ప్రత్యేకంగా ఒక మోటర్ ఏర్పాటు చేసి ఆ మోటారు ద్వారానే నీళ్లు సప్లై చేస్తే సమస్య రాదు అని ఈ సమస్యను అధికారుల దృష్టికి, నాయకుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకోక పోయినా ప్రయోజనం లేదు అని చెప్పడం జరిగింది. మరియు ఉప్పర హాలు ,రౌడూరు గ్రామాలకు చెరువుల నుంచి డైరెక్ట్ గా ఫిల్టర్ లేకుండా నీళ్లు సప్లై చేస్తున్నారు. అదేవిధంగా నది తీరా గ్రామాలకు సైతం నీటి సమస్య చాలా తీవ్రంగా ఉన్నదని తెలపడం జరిగింది . ఈ యొక్క సమస్యల పైన ఈరోజు కౌతాళం మండలంలో సిపిఎం పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగినది. ఈ యొక్క ధర్నాలో సి పి ఎం పార్టీ సీనియర్ నాయకులు కే మల్లయ్య మండల కన్వీనర్ బి ఈరన్న నాయకులు రామలింగ, హనుమంతు, టి. వీరేష్ రామాంజ నేయులు, వెంకటేష్, వన్నూరప్ప, వీరయ్య స్వామి బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

### ఫ్యూన్ పోస్ట్ కొరకు అంతర్గత సింగరేణి

# ఉద్యోగులకు వ్రాత పరీక్ష

**మణుగూరు మార్చి 26 సూర్య న్యూస్:** మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ నందు వివిధ విభాగాలలో పని చేస్తూ ఆఫీసు అటెండర్ చేయుటకు ఆసక్తి, అర్హత గల అంతర్గత



ఉద్యోగుల కొరకు బుధవారం సిఈఆర్ క్లబ్ భద్రాద్రి స్టేడియం, పివి కాలనీ నందు వ్రాత పరీక్ష నిర్వహించారు. ఎస్వో టు జిఎం డి శ్యామ్ సుందర్, ఏరియా డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్, డిజిఎం (ఐఈడి) కె వెంకటరావు కలిసి ముందుగా సీల్డ్ కవర్లో ఉన్న ప్రశ్నావళిని ఓపెన్ చేసి అభ్యర్థులకు అందజేశారు. 4 పోస్టుల కోసం 09 మందిఅభ్యర్థులు హాజరు కాగా వ్రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 4 అభ్యర్థులను ఎంపిక చేశారు. పూర్తి పారదర్శకంగా జరిగిన పరీక్ష ఫలితాలను ఈ రోజు సాయంత్రం 5:00గంటలకు నోటిస్ బోర్డు ద్వారా తెలియజేస్తామన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఏరియాలో ఉన్న ఖాళీలకు అనుగుణంగా ఫ్యూన్ ఉద్యోగంలో నియామకం చేపట్టడం జరుగుతుందని డిజిఎం పర్సనల్ రమేశ్ తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణకు సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు కట్టించుకుంటారు

**-కుక్కలను పట్టించుకోరు..!**

**చౌడేపల్లి మార్చి26 సూర్య న్యూస్:** గ్రామ పంచాయతీ అధికారులు ఇంటిపన్నులు, కుళాయి నీటి పన్ను,ఇలా వివిధ రకాల పన్నులు మాత్రం టైం టూ టైం వసూలు చేస్తున్నారు. గ్రామం లో కుక్కల బెడద విపరీతమై దారిన వచ్చిపోయే వాళ్ళను వెంబడిస్తున్నాయి. అటువంటి కుక్కలను నియంత్రించాల్సిన



అవసరం గ్రామపంచాయతీ అధికారుల పై లేదా అంటూ పలు విమర్శలు వినిపిస్తున్నాయి.కావున సంబందిత అధికారులు వీధి కుక్కల ను నియంత్రించాలని,పశు సంవర్ధక శాఖతో కలసి వాటికి సంతానోత్పత్తి కలగకుండా చేయాలని,అలాగే పెంపుడు కుక్కలకు విధిగా లైసెన్సులు మంజూరీ చేయాలని గ్రామస్తులు కోరుచున్నారు.

### సింగరేణి బిసి ఉద్యోగుల సంఘం...

# లైజన్ ఆఫీసర్‌గా వీరభద్రరావు నియామకం

**హర్షం వ్యక్తం చేసిన బీసీ ఉద్యోగులు**

**మణుగూరు మార్చి 26 సూర్య న్యూస్:** మణుగూరు ఏరియా సింగరేణి బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం లైజన్ ఆఫీసర్‌గా నియమితులైన కొండాపురం గని ప్రాజెక్ట్ అధికారి పి వీరభద్ర రావును సింగరేణి బీసీ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. బుధవారం పీవీ కాలనీ ఇల్లందు క్లబ్ లో బిసి ఉద్యోగులు పెద్దమల్ల వీరభద్రరావుకు పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి బీసీ ఉద్యోగుల సంఘం మణుగూరు ఏరియా అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా పదకొండు ఏరియా లలో లైజన్ ఆఫీసర్ ల నియామకం చేపట్టడం శుభసూచకమని, రాబోయే రోజులలో బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రోస్టర్ సైకిల్ ప్రకారం న్యాయము జరుగుతుందనీ ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఏరియా బిసి సంఘం లైజన్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన వీరభద్రరావుకు శుభాకాంక్షలు



తెలిపారు. సన్మాన గ్రహీత వీరభద్ర రావు మాట్లాడుతూ బీసీ లు ఐక్యతగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి తోటి బీసీ ఉద్యోగికి సహాయం చేయాలని అవసరమైనచో లైజన్ ఆఫీసర్ కి తెలియపరచి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. మణుగూరు ఏరియా బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సభలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా బీసీ సంఘం మణుగూరు ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ బి శ్రీనివాస చారి, పీకే ఓసి ప్రాజెక్టు మేనేజర్ కె సురేష్ కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కట్ల శ్రీనివాసరావు , బీసీ సంఘం నాయకులు కోడి కృష్ణమూర్తి , షేక్ అబ్దుల్ రవూఫ్ , వల్లూరి వెంకటరత్నం, ఎండి షాబుద్దీన్, సాయిల సురేష్, సర్వర్ నబి,ఆవుల నాగరాజు, కృష్ణారావు, కోడిశ్రీనివాస్, నరేష్, వంశీ, సిస్టర్ పద్మావతి, ఎండి అమీనుద్దీన్, యాకుబ్ పాషా, బొడ్డు సంతోష్ చరణ్, రామకృష్ణ, శివకుమార్, జంపాల శ్రీనివాస్, జానకి ప్రసాద్, ఉపేందర్, ఇందూరి శంకర్, సేపూరి సుధాకర్, షేక్ మెహబూబ్ జానీ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదంలో...
# నష్టపోయిన రైతుల ఆవేదన

**జగ్గయ్యపేట మార్చి26 సూర్య న్యూస్ :** పట్టణంలోని సాయి తిరుమల అగ్రి ప్రొడక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ కోల్డ్ స్టోరేజ్ భారీ అగ్ని ప్రమాదంతో రైతుల కుటుంబాలు



రోడ్డుపాలయ్యారు. అగ్నిమాపక సిబ్బంది సోమవారం అర్ధరాత్రి మొదలుకొని మంగళవారం అంతా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు.సాయి తిరుమల అగ్రి ప్రొడక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ కోల్డ్ స్టోరేజ్ లో మార్చి 1 వ తేదీ నాటి అధికారుల లెక్కల ప్రకారం 385 మంది రైతులు సుమారు 14000 బస్తాల మిర్చిని నిల్వ ఉంచారని తెలుస్తుంది.కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం జగ్గయ్యపేట యూనియన్ బ్యాంక్ నుండి సుమారు 6 కోట్ల 60 లక్షల రూపాయల రుణాన్ని బ్యాంకు నుండి 19 మంది పేర్ల మీద రుణాన్ని తీసుకున్నారని బ్యాంకు సిబ్బంది అంటున్నారు.కోల్డ్ స్టోరేజ్ వారు అర్ధరాత్రి పూట లారీలతో మిర్చిని తరలించారని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు.అధికారులు సీసీ కెమెరాలు పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు..కోల్డ్ స్టోరేజ్ కు,ఫైర్ సేఫ్టీ లేదనే అనుమానాలు వ్యక్తం చేశారు.ఇన్సూరెన్స్ రెన్యువల్ పూర్తి అయిన విషయం తెలిసి కూడా ఎందుకు రెన్యువల్ చేయలేదని,ఇంత జరిగిన కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యాన్నీ ఎందుకు అరెస్టు చేయలేదని సిఐ వెంకటేశ్వర్లును రైతులు నిలదీస్తున్నారు..దీని వెనుకాల ఎవ్వరైన నాయకులు ఒత్తిడి పెట్టి రైతులను అన్యాయం చేయడానికి చూస్తున్నారా అని అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.నష్ట పోయిన మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ల్యాప్స్ అయిన ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయలేని కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు అడుగుతున్నారు.,తమ బ్యాంకు రుణాలు ఎవ్వరు కట్టాలని సీఐ ముందు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు..దీనితో సిఐ స్పందించి మండల తహశీల్దార్ వారి రిపోర్ట్ ఆధారంగా విచారణ చేపడుతున్నామని,ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని రైతులకు సర్ది చెప్పారు.

### కోగిలతోట శ్రీ హగరి బసవేశ్వర దేవాలయానికి
# గ్రావెల్,సిసి రోడ్లు వేయండి

**హొళగుంద మార్చి 26 సూర్య న్యూస్:** మండలంలోని కోగిలతోటలో వెలసిన శ్రీశ్రీ హగరి బసవేశ్వర దేవస్థానానికి గ్రావెల్ మరియు సిసి రోడ్ల నిర్మాణానికి స్థానిక అంబేద్కర్



బోర్డు నుండి హగరి బసవేశ్వర దేవస్థానం వరకు రోడ్లు వేయాలని గ్రామస్తులు తెదేపా నాయకులు ఆలూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పబ్లిక్ గ్రీవెన్స్ నందు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా టిడిపి యువ నేత గిరి మల్లేష్ గౌడ్ స్పందించి మాట్లాడుతూ ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో గ్రావెల్ మరియు సిసి రోడ్ నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోగిలతోట మాజీ సర్పంచ్ కే.గోవర్ధన్, ఎమ్మార్పీఎస్ హొళగుంద మండల అధ్యక్షుడు వీరేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లిలో ఆశీల్ వసూలులో వివాదం..!



**ఎన్టీఆర్ బ్యూరో మార్చి26 సూర్య న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీ ఆశీల్ వసూల్ కు టెండర్ ప్రక్రియను ప్రారంభించింది.అయితే చిరు వ్యాపారులు, తోపుడు బండ్ల వద్ద ఆశీల్ వసూల్ ను టీడీపీ కౌన్సిలర్లు వ్యతిరేకిస్తున్నారు. మున్సిపల్ శాఖ మాత్రం ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఆశీల్ వసూల్ చేయాలని బావిస్తున్నది.అధికార పార్టీ నేతల వ్యతిరేకత నడుమ ఆశీల్ వసూల్ పై ఉత్కంఠ నెలకొంది.పోలీసు బందోబస్తు నడుమ ఆశీల్ టెండర్ నిర్వహించేందుకు మున్సిపల్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

### మంత్రి ఆదేశాల మేరకు పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న
# పెనుకొండ పట్టణ అధ్యక్షులు శ్రీరాములు యాదవ్

**పెనుకొండ మార్చి 26 సూర్య న్యూస్ :** పట్టణంలోని దర్గాపేట వీధులనందు గల ఉప్పరవాద కాలనీలో గత 15 సంవత్సరాలుగా ఉప్పర వాడ మిట్ట పైన ఇల్లు నిర్మించారు అయితే విద్యుత్






సౌకర్యంలేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుచుండేవారు ,ఈ సమస్య పరిష్కారం చేయాలని మంత్రి సవితమ్మ,ఆదేశాలతో ఈరోజు విద్యుత్ స్తంభాలు విద్యుత్తు కేబుల్ వైర్లును విద్యుత్ సిబ్బంది విద్యుత్ వైర్లు లాగడం జరిగింది,అదేవిధంగా త్రాగునీటి ఇబ్బందులు పడకూడదని త్రాగునీటి సిస్టన్ లు ఏర్పాటు చేయడం జరుగు తోంది, ఈ పనులను పరిశీలించిన టిడిపి నాయకులు, అదేవిధంగా దర్గా వెనుక భాగాన గల బోర్ వెల్ కు వైసిపి నాయకులు మోటార్, బోర్ పైపులు తొలగించి గతంలోనే తీసుకెళ్ళారని, కావున మోటార్ పైపులు ఏర్పాటు చేయాలని దర్గా పేట కాలనీ వాసులు టిడిపి నాయకుల దృష్టి కి తీసుకురాగా, వెంటనే సమస్య ను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పరిష్కరిస్తామని కమీషనర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు ,మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, త్రివేంద్ర ,వలీపీరా, ఇక్బాల్, నన్ను, బర్కత్, నజీర్, బోయనంజుండ, కురుబ నంజుండ, సుబ్రహ్మణ్యం,పులుగూరశ్రీనివాసులు, సోము, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు బడే రాత్ విద్యుత్ అంతరాయం కలగకుండా చూడలి

**రామాపురం మార్చి 26 సూర్య న్యూస్:** నేడు బడే రాత్ సందర్భగా పట్టణంలో విద్యుత్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతూ రాయచోటి టౌన్ కాంగ్రెస్



కమిటీ అధ్యక్షుడు షేక్ బాబా సర్దార్ బుధవారం పట్టణంలోని ఏ.పి.ఎస్. పి.డి.సి.ఎల్. ఆపరేషన్ ఇ.ఇ.కి ఒకవినతి పత్రాన్ని సమర్పించారు. ముస్లిం మైనార్టీలు పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో భాగంగా నేడు గురువారం తెల్లవారు జాము నుంచి ముస్లిం మైనార్టీలు అందరూ బడే రాత్ (పెద్దల రాత్రి) సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో పట్టణములోని అన్ని మసీదులలో చిన్నలు, పెద్దలు కఠోర దీక్షతో రాత్రంతా మేల్కొని ప్రత్యేక (నమాజ్) ప్రార్థనలు చేయడం జరుగుతుందని తెలిపారు.విద్యుత్ సరఫరాలో పట్టణం లో ఎక్కడ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పఠాన్ ఖాదర్ ఖాన్, పఠాన్ ఇబ్రహీం,ఎస్. ముబారక్,మైనారిటీ చైర్మన్ సయ్యద్ అలీ, ఎస్.మహమ్మద్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల సమగ్రాభివృద్ధికి ప్రణాళిక : సీఎం చంద్రబాబు

**అమరావతి మార్చి 26సూర్య న్యూస్ :** రాష్ట్రంలో ప్రతి జిల్లా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. రెండో రోజు కలెక్టర్ల సదస్సులో జోన్-1 పరిధిలోని ఆరు జిల్లాలపై సీఎం సమీక్షించారు. కలెక్టర్ల నుంచి 2025-26 యాక్షన్ ప్లాన్ ను తీసుకున్న సీఎం.. జిల్లాస్థాయిలో పాలనపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా టూరిజం రంగంపై ఎక్కువ దృష్టి పెట్టాలని సీఎం కోరారు. తాను 30 ఏళ్లుగా పర్యాటకాభివృద్ధి కోసం మాట్లాడుతున్నానని, అప్పుడు తన మాటలను అర్థం చేసుకోని కమ్యూనిస్టులు కూడా ఇప్పుడు టూరిజంపై తనతో ఏకీభవిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. నిన్న తెలంగాణ అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడిన విషయాన్ని చంద్రబాబు ప్రస్తావించారు. ఉత్తరాంధ్రలో ముఖ్యంగా విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పర్యటకాభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ఉత్తరాంధ్రతోపాటు రాష్ట్రంలో కాస్మోపాలిటిన్ సిటీగా వృద్ధి చెందుతున్న విశాఖలో కనీసం ఐదు వేల హోటల్ గదులు అందుబాటులో ఉండాలని సీఎం సూచించారు. అదేవిధంగా అనకాపల్లి, అరకు ప్రాంతాల్లో కూడా అధునాతన వసతులతో పర్యాటకులకు ఆతిథ్యం కల్పించాలని కలెక్టర్లకు నిర్దేశించారు. కొత్తగా ఏర్పడిన అనకాపల్లి, అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో కలెక్టరేట్లతోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. పాత జిల్లా కేంద్రాలతో సమానంగా కొత్త జిల్లా కేంద్రాలు, జిల్లాలు అభివృద్ధి చెందాలని సీఎం సూచించారు. అల్లూరి జిల్లాను పూర్తిగా సేంద్రియ సేద్యం దిశగా ప్రోత్సహించాలని, విశాఖ, అనకాపల్లి జిల్లాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్లు యాక్షన్ ప్లాన్ అమలు చేయాలన్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లాకు భారీ పరిశ్రమలు వస్తున్నాయని, ఈ





పరిశ్రమల్లో పనిచేసేవారికి వసతి సమస్య రాకుండా ఇళ్ల నిర్మాణాలను కూడా ప్రోత్సహించాలని సీఎం సూచించారు.

**తలసరి ఆదాయంలో విశాఖ ఫస్ట్.. శ్రీకాకుళం లాస్ట్**

తలసరి ఆదాయంలో విశాఖ జిల్లాలో రాష్ట్రంలోనే తొలి స్థానంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర సగటు కన్నా విశాఖ ఎక్కువ తలసరి ఆదాయం సాధిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. విశాఖ తర్వాత అనకాపల్లి, అల్లూరి జిల్లాలు నిలుస్తున్నాయన్నారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా తలసరి ఆదాయంలో బాగా వెనకబడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను ప్రోత్సహించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

**వీఎంఆర్డీఏలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్...** వచ్చే ఏడాదిలోగా నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లను సూచించారు. లక్ష మంది పారిశ్రామిక వేత్తలు, వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే లక్ష్యాలతో ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం వెల్లడించారు. విశాఖలో ఏర్పాటు చేయనున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఇందుకోసం వీఎంఆర్డీఏ భవనాలను సిద్ధం చేసినట్లు విశాఖ జిల్లా కలెక్టర్ చెప్పడంతో వచ్చేనెలలో ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విశాఖ నగరానికి కావాల్సిన కూరగాయలు అనకాపల్లి, అల్లూరి జిల్లాల నుంచి పంపేలా కలెక్టర్లు ప్రణాళిక రచించాలని సీఎం సూచించారు. అదేవిధంగా అల్లూరి జిల్లాలో ఆదివాసీలకు సమస్యగా మారిన ఆధార్ కార్డులను త్వరలో పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లక్ష మంది గిరిజనులు, 35 వేల మంది పిల్లలకు ఆధార్ కార్డులు లేని విషయాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబు వెంటనే వారికి ఆధార్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్

### ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు మార్చి 26 సూర్య న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి





గుంతకల్లు పట్టణం లోని పరిటాల శ్రీరాములు కల్యాణ మండపం నందు ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజా దర్బార్ లో భాగంగా ప్రజల నుంచి క్షుణ్ణంగా సమస్యలు విని వారి వినతి పత్రాలను స్వీకరించారు. వారి సమస్యలను అప్పటికప్పుడు పరిష్కారం చేయడానికి అధికారులతో ఫోన్లో మాట్లాడి కొన్నిటిని పరిష్కరింపజేశారు. అదేవిధంగా 8వ విడత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం లోని లబ్ధిదారులు వారి ఆరోగ్యం బాగోలేక అప్పులు చేసి హాస్పిటల్ లో చూపించుకుని అన్న ఇది మా పరిస్థితి అని గుమ్మనూరు జయరాం కి అర్జీలు పెట్టుకున్నారని వారి కుటుం బాలకు పెద్ద దిక్కుగా ఉండి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారం తో గుంతకల్లు నియోజకవర్గం కి 41,10,970/-రూ సీఎం రిలీఫ్ ఫండ్ కింద తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం తెలిపారు. ప్రజలకు ఏ కష్టాలు వచ్చినా మీ సమస్యలు పరిష్కరించడానికి నేను ముందు ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మరియు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బి.ఎస్.కృష్ణారెడ్డి,జనసేన నియోజకవర్గం సమన్వయ బాద్యులు వాసగిరి మణికంఠ,ఏపీ ఫెడ్ మెంబెర్ కేసీ.హరి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ , డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, మరియు గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

**ప్రొద్దుటూరు మార్చి 26 సూర్య న్యూస్:** వికసిత ఫౌండేషన్ శూలం లక్ష్మీదేవి ఆధ్వర్యంలో మోపురి రామయ్య మోపిరి నారాయణమ్మ మనవరాలు రిషిత మొదటి పుట్టినరోజు సందర్భంగా వికాస్ విహార్ దివ్యాంగుల పాఠశాలలో అన్నదానం చేయడం జరిగినది శూలం



లక్ష్మీదేవి మాట్లాడుతూ పుట్టినరోజులకు ,పెళ్లిరోజులకు, వృద్ధాశ్రమాలకు ,అనాధ స్కూల్ పిల్లలకు ,అన్నదానం చేయడం చాలా మంచిది అని ఇప్పటికీ మన ప్రొద్దుటూరు లో కొంత మందే అన్నదానాలు చేస్తున్నారు చాలా మంచిది వారికి నాకృతజ్ఞతలు తెలియచేస్తు ఇంకా చాలా మంది చేయాలని కోరుకుంటున్నాను ఇంకా ఈ కార్యక్రమంలో చదల రాము,కొండయ్య,మేడం ఝాన్సి పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో టీడీపీ నేతలు రెచ్చిపోతున్నారు

### రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**శ్రీ సత్యసాయి బ్యూరో మార్చి 26 సూర్య న్యూస్** అధికారంలో ఉన్నారనే అహంతో వైఎస్సార్సీపీ నేతలను టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారు. తాజాగా సత్యసాయి జిల్లాలో టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత వర్గీయుల హల్చల్ చేశారు. ఈ క్రమంలో టీడీపీ నేతల దారుణాలపై మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.వివరాల ప్రకారం.. సత్యసాయి జిల్లాలోని రామగిరిలో టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత వర్గీయుల తాజాగా దాడులకు తెగబడ్డారు. వైఎస్సార్సీపీ



ఎంపీటీసీలకు విప్ జారీ చేసేందుకు వెళ్లిన లాయర్ కురుబ నాగిరెడ్డి, వైఎస్సార్సీపీ నేతలు రామాంజనేయులు, హరిలపై దాడి చేశారు. ఈ క్రమంలోనే పరిటాల వర్గీయులు.. వాహనం ధ్వంసం చేశారు. ఇంత జరుగుతున్నా.. అక్కడే ఉన్న పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారు తప్ప.. వారిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదుఇక, రామగిరి మండలంలో మొత్తం 10 ఎంపీటీసీ స్థానాలు ఉండగా.. వైఎస్సార్సీపీ-8, టీడీపీ-1 ఒక్క స్థానంలో విజయం సాధించగా.. ఒక్క స్థానం ఖాళీగా ఉంది. ఈ నేపథ్యంలో దాడులు, దౌర్జన్యంతో ఎంపీపీ పదవి కైవసం చేసుకోవాలని టీడీపీ కుట్రలు పన్నుతోంది. ఇందులో భాగంగానే టీడీపీ నేతలు వైఎస్సార్సీపీ నేతలను టార్గెట్ చేస్తూ దాడులకు తెగబడుతున్నారని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు...

### శ్రీ సత్య సాయి జిల్లా ను బాలల స్నేహ జిల్లా గా ఏర్పాటుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**చిలమత్తూరు మార్చి 26 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని స్టానిక మహాత్మా జ్యోతిభా పూలే ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో ఆర్.డి.టి మరియు మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ శోభారాణి అధ్యక్షతన "బాలికలను చదివిద్దాం-బాలికలను రక్షిద్దాం" అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ డి టి మడకశిర రిజినల్ డైరెక్టర్ మల్లికార్జున, హిందూపురం ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని శాంతి, , మండల విద్యాధికారి సాల్మాన్ రాజు మరియు ఎస్ ఐ మున్నీర్ అహ్మద్ విచ్చేసినారు. హిందూపురం ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని శాంతి మాట్లాడుతూ చిలమత్తూరు మండలాన్ని బాలల బాల్య వివాహాలు లేని మండలముగా తయారు చేయడానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని కోరుతూ అమ్మాయిలు అవకాశాలను అందిపుచ్చుకోవాలని అలాగే ప్రస్తుత సమాజంలో ఎదురైయ్యే సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని అలాగే తల్లిదండ్రులు చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానసిక, శారీరక ఒత్తిడికి గురి కావడం మరియు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలుపుతూ ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమము అని తెలియజేశారు అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహా%శీ% చేసుకున్న, నిర్వహించిన, సహకరించిన మరియు హాజరైన ప్రతి ఒక్కరూ శిక్షార్హులు ఇందుకు గాను



రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా రెండు విదింప బడుతాయి అని తెలియజేస్తూ ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100 మరియు 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేసినారు.ఆర్ డి టి మడకశిర రిజినల్ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ ఆర్ డి టి సంస్థ బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వ శాఖలతో కలసి ముందస్తు చర్యగా అన్ని ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలని ఏర్పాటు చేసి పిల్లలకు మరియు తల్లిదండ్రులకు ప్రస్తుత సమాజంలో పిల్లలకున్న సమస్యల పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందని తెలుపుతూ ప్రతి అమ్మాయి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని వాటిని చేరుకోవడానికి నిరంతరం సాధన చేయాలి మధ్యలో ఎదురైయ్యే చిన్న చిన్న ఆకర్షణలకు లోనుకాకుండా ముందుకు సాగినపుడే అనుకున్న లక్ష్యం చేరుకుంటారని తెలియజేసినారు. ప్రస్తుతం బాలికలు నేటి సమాజంలోఎక్కడ చూసినా చిన్న చిన్న సరదాలకోసం ఆకతాయిల వలలో పడి ఒక వైపు తల్లిదండ్రుల కష్టాన్ని మరచి మరో వైపు తమ జీవిత లక్ష్యాన్ని మరచి అతి పిన్న వయసులోనే తమ జీవితాలని అంధకారంలోకి నెట్టుకుంటున్నారు కావున ఎలాంటి ఆకర్షణలకు గురి కాకుండా తమ జీవితాన్ని వారే పరిరక్షించుకోవాలి అని తెలియజేసినారు. మండల విద్యాధికారి సాల్మాన్ రాజు మాట్లాడుతూ బాలలను కాపాడవలసిన భాద్యత ప్రతి ఒక్కరిది అలాగే బాలలు కుడా తమ హక్కులను మరియు భాధ్యతలను తెలుసుకొని నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్టుగా భవిషత్తు లో ప్రతి ఒక్కరు అత్యున్నత స్థాయికి ఎదగాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ డి టి మహిళా అభివృద్ధి విభాగం టీం లీడర్ ఆదినారాయణ, ఆర్ డి టి ఏరియా టీం లీడర్ జయచంద్ర రెడ్డి, సి ఓ చెన్నారెడ్డి, ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రాధ, అంగన్వాడి కార్యకర్తలు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

### ఎంత ఎదిగినా వదులు ఉండడమే

# అతని నైజం..!

**స్నేహమంటే ఇదేనా..?**

**పుంగనూరు మార్చి 26సూర్య న్యూస్ :** ప్రముఖ సినీ హీరో సప్తగిరి తన సినిమా పెళ్లికాని ప్రసాద్ సూపర్ హిట్ అవడంతో తన సొంత గ్రామమైన అయిన పుంగనూరు సుగుటూరు





గంగమ్మ దర్శించుకుని అలాగే తను ఇంటర్మీడియట్ బసవరాజ జూనియర్ కాలేజీలో 1996-98 బ్యాచ్ స్నేహితులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని, అప్పటి చిలిపి చేష్టలు, కేరింతలు, కాలేజీ ఎగ్గొట్టి కోనేటిలో ఆడుకొన్న రోజులు, అన్నీ గుర్తుకు చేసుకున్నారు. అప్పటి కో-ఎడుకేషన్ కాలేజీ గుసగులు, సెకెండ్ ఇయర్ కు కాలేజీ సపరేట్ అవ్వడం, తన ఇంటర్మీడియట్ స్నేహితులను ప్రతి ఒక్కరినీ పేరు పెట్టి పిలవడం చూస్తుంటే ఎంత ఎదిగినా ఒదిగి ఉండటం ఎలానో ఆయన్ను చూసి నేర్చుకోవాలని స్నేహితులు అందరూ అభినందించారు. ఈ సందర్బంగా చౌడేపల్లి కి చెందిన బాబురమేష్ ప్రస్తుతం ఉపాద్యాయ వృత్తి లో ఉన్నాడు. ఆయన్ను కౌగలించుకొని మదుర జ్ఞాపకాలను పంచుకున్నారు. స్నేహమంటే ఇదేరా అనే భావన కలిగించారు.

## ఎంపీ నిధులతో సిసి రోడ్లు ప్రారంభం

**గోరంట్ల మార్చి 26 సూర్య న్యూస్ :** హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బికె పార్థసారథి నిధులతో మల్లాపల్లి పంచాయితీలో దేవా సారధ్యంలో సిసి రోడ్ల నిర్మాణానికి కొత్తపల్లి



గ్రామల్లో శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి దేవా నరసింహాప్ప మాట్లాడుతూ ఎంపీ పార్థసారథి ఆదేశాలు మేరకు ఆయన నిధులతో అన్ని గ్రామాల్లో సిసి రోడ్లను వేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు ఇందులో భాగంగానే గత రెండురోజుల నుండి సిసి రోడ్ల కోసం భూమి పూజ చేసి పనులను ప్రారంభినట్లు దేవా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి, జిల్లా కార్యదర్శి దేవా నరసింహాప్ప, ఫిరోజ్ బాష, నాగేంద్ర, చాందు, కార్తీక్ యాదవ్, ఈశ్వరయ్య, ప్రశాంత్,రెడ్డి చెరువు కట్ట కుమార్, రెడ్డి చెరువు కట్ట నరేష్ తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు కు స్థల పరిశీలన చేసిన

# మున్సిపల్ చైర్ పర్సన్


**హిందూపురం మార్చి 26 సూర్య న్యూస్:** హిందూపురం పురపాలక సంఘం పరిధిలో 35వ వార్డు భాగ్యనగర్ ప్రాంత ప్రజలు విధ్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పెట్టుకోవటానికి సరైన



స్థలమును చూపించవలేనని భాగ్యనగర్ ప్రాంత ప్రజలు మునిసిపల్ చైర్ పర్సన్ కు విన్నావించుకోగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ భాగ్యనగర్ ప్రాంతాన్ని సందర్శించి ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ స్థలమును సర్వే చేయవలసినదిగా మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు తో కలిసి వార్డులో పర్యటించారు. హైద్రాబాద్ లె ఔట్ కావున ప్లాన్ లో ప్రభుత్వ రిజర్వు స్థలం వుండాలని సదరు స్థలం ఈ ప్రదేశం లో ఎక్కడ పొందుపరిచారో సర్వేయర్ తో సర్వే చేయించి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కోసం స్థలం కేటాయిస్తామన్నారు. ఈ మేరకు ఫోన్ ద్వారా సర్వేయర్ ను మాట్లడినారు. అనంతరం వార్డులలో రోడ్లు, కాలువలు, లైటింగ్, నీటి సమస్యల గురించి ఎటువంటి ఇబ్బందులు తదితర సమస్యలు ప్రజల నుండి తెలుసుకున్నారు ,ఆయా సమస్యలు వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మద్దన జయరాములు, టిడిపి నాయకులు నాగేంద్ర, హరీష్, చంద్ర, వెంకటస్వామి, నూర్ బాషా, మూర్తి, మక్బూల్ బాషా సచివాలయం సిబ్బంది మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పట్టణ కార్యవర్గ సమావేశం

**జగ్గయ్యపేట మార్చి26 సూర్య న్యూస్ :** బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ కార్యాలయంలో ఆపార్టీ జగ్గయ్యపేట పట్టణ కార్యవర్గ సమావేశం బుధవారం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ బ్రహ్మయ్య మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల రమేష్ పాల్గొన్నారు. టౌన్ కమిటి గురించి అడిగి తెలుసుకున్నారు. పట్టణలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో,జిల్లా కోర్ కమిటీ సభ్యులు కీసర రాంబాబు, పట్టణ అధ్యక్షులు యాం పొంగు రాజా, పట్టణ ప్రధాన కార్యదర్శులు సుభాని, షణ్ముఖ, మండల అధ్యక్షులు పగిడి పత్తి తిరుపతిరావు, మండల ప్రధాన కార్యదర్శి కొల్లి భానుసాయి, జగ్గయ్యపేట పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆలూరు శశికాంత్, పట్టణ మైనారిటీ మోర్చా అధ్యక్షులు షేక్ బాషా, సీనియర్ నాయకులు వేదా సుబ్రహ్మణ్యం, మేడూరి వెంకటేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షులు గోలి రాఘవేంద్ర, నెమలి నరేష్, సోమిశెట్టి కరంచంద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాటుబాంబు పేలి కుక్క మృతి



**చౌడేపల్లి మార్చి 26సూర్య న్యూస్:** మండలంలోని దుర్గ సముద్రం గ్రామ పంచాయతీ, దాదేపల్లి సమీపం లో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు అడవి పందుల కోసం నాటు బాంబులను ఉంచారు. ఈ క్రమం లో పెంపుడు కుక్క వెళ్ళి నాటు బాంబు కొరకడం తో మూతిమొత్తం పగిలి చనిపోయింది. ఈ మద్య మండలం లో ఇలా నాటుబాంబుల వలన జంతువులు మరణించడం ఎక్కువ అయ్యాయి. కాబట్టి నిఘా ఉంచాల్సిన అవసరం ఉంది.

# ఉద్యోగ, ఉపాధి అవకాశాల కొరకు, నిరుద్యోగ భృతికై ఉద్యమిద్దాం :ఏఐవైఎఫ్

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్**

**రాయదుర్గం మార్చి 26 సూర్య న్యూస్ :** నియోజకవర్గం లో 17వ జాతీయ మహాసభల లోగో ఆవిష్కరణ చేయడం జరిగింది 2025 మే 15 నుండి 18 వరకు తిరుపతి లో జయప్రదం చేయండి అన్ని పిలుపు నివ్వడం జరిగింది అనంతరం మన దేశ భవిష్యత్తు తీర్చిదిద్దడంలో యువత పాత్ర అత్యంత కీలకం, యువతరంలో ప్రగతిశీల, అభ్యుదయ భావజాలం, లౌకిక, ప్రజాస్వామిక ఆలోచనలను, నైతిక విలువలను, మానవత్వాన్ని పెంపొందించడానికి అఖిల భారత యువజన సమాఖ్య,ఎ.ఐ.వై.ఎఫ్. నిరంతరం కృషి చేస్తున్నది. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు, కన్నెగంటి హనుమంతు లాంటి అమరవీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని 1984లో ఏర్పాటైన ఆంధ్ర రాష్ట్ర యువజన సమాఖ్య స్వాతంత్రోద్యమంలో యువతను సమీకరించి వీరోచితమైన పోరాటం చేసింది. దేశాన్ని పట్టి పీడిస్తున్న తెల్లదొరలను తరిమింది. దేశ స్వాతంత్ర్యానంతరం పాలకవర్గాల దోపిడీని అడ్డుకునేందుకు 1959 మే 3వ తేదీన అఖిల భారత యువజన సమాఖ్య,ఎ.ఐ.వై.ఎఫ్.గా ఆవిర్భవించింది. పొత్తిళ్ళలోనే ఎన్నో ఉద్యమ అటుపోట్లను ఎదుర్కొన్న అఖిల భారత యువజన సమాఖ్య పోరాడి వయోజనులకు ఓటు హక్కు సాధించింది. 'జాబ్ ఆర్ జైల్, 'సేవ్ ఇండియా ఛేంజ్ ఇండియా' నినాదాలతో ఉద్యమించింది. అవినీతి, అరాచకం, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడింది. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం, ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలనే సమున్నత ఆశయాలతో




సమరశంఖం పూరించింది. దోపిడీదారులు, అరాచక శక్తుల పాలిట సింహస్వప్నమైంది. యువతను నిర్వీర్యం చేస్తోన్న మద్యం, డ్రగ్స్, ఇతర సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు నెరపింది. సామాజిక చైతన్యం, శాస్త్రీయ దృక్పథం వంటి ఉన్నత ఆలోచనా విధానాలతో ముందుకు సాగుతోంది. నాటి నుండి నేటి వరకు యువజన హక్కుల సాధనకు, సామాజికాభివృద్ధికి పాటుపడుతూ యువజ నోద్యమాల సారథిగా ముందుకు సాగిపోతున్నది ఎ.ఐ.వై.ఎఫ్. ఈ నేపథ్యంలో 2025 మే 15-18 తేదీలలో తిరుపతిలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య జాతీయ 17వ మహాసభలు భావి యువజనోద్యమాలకు శంఖారావం పూరించనున్నాయి. అన్నీ తెలిపారు. 2014 ఎన్నికల సమయంలో తాము అధికారంలోకొస్తే ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏరుదాటాక తెప్ప తగలేసింది. మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చి దశాబ్ద కాలం గడిచినా ఇంతవరకు ఈ హామీ అమలుకు నోచుకోకపోగా, నిరుద్యోగం తీవ్రమైంది. మన దేశ యువతలో 5 కోట్ల మంది నిరుద్యోగులుండగా, మరో 5 కోట్ల మంది చాలీచాలని వేతనాలతో బతుకీడుస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వరంగ సంస్థల్లో 45 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉండగా, ఒక్క రైల్వేలోనే 4 లక్షల ఉద్యోగాలకుపైగా ఖాళీలున్నాయి. బ్యాంకింగ్ సెక్టార్లో 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగం, ఆర్థిక సమస్యలు వెంటాడుతూ మన దేశంలో 3 కోట్లకు పైగా యువత మానసిక సమస్యలతో, నిరాశా నిస్పృహలతో బాధపడుతున్నట్లుగా తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. ఇలాంటి సమస్యలపై ప్రతిష్టాత్మకంగా మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్లో ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను తిరుపతిలో నిర్వహించు కుంటున్నాం ఈ కార్యక్రమానికి కవులు మేధావులు నిరుద్యోగ యువతి యువకులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రేష్ రాష్ట్ర సమితి సభ్యులు మురళి జిల్లా సమితి సభ్యులు నాగయ్య ఉరవకొండ మండల కార్యదర్శి నవీన్ బాబు మండల కోశాధికారి వేణు పండు సంతోష్. తదితరులు పాల్గొన్నారు.

### ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి ఇక్కడే ప్రభుత్వ వైద్య సేవలు

## అందిస్తున్న.. డాక్టర్ సాయిమోహన్

**మణుగూరు మార్చి 26 సూర్య న్యూస్:** ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి ఇక్కడే ప్రభుత్వ వైద్య సేవలు అందించేందుకు వచ్చానని డాక్టర్ మార్తి సాయి మోహన్ యాదవ్ అన్నారు.



బుధవారం కాంగ్రెస్ పార్టీ నేతలు ఏరియా హాస్పిటల్ కు కొత్తగా నియమితులైన డాక్టర్లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు మంచిగా సేవలు అందించాలని కోరారు. మణుగూరు పట్టణానికి చెందిన మార్తి శ్రీనివాస్ యాదవ్ ఆంధ్రప్రభ దినపత్రిక తనయుడు మార్తి సాయి మోహన్ యాదవ్ ఈ ప్రాంతానికి వైద్యసేవలు అందించేందుకు వచ్చినందుకు కాంగ్రెస్ నేతలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణాధ్యక్షులు పిరినాకి నవీన్, శివ సైదులు, నీలకంఠేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు, నాయకులు గాండ్ల సురేష్, బల్లెం సురేష్, బర్ల శ్వేతన్, బోజ్జా త్రిమూర్తులు, పల్లపు నాగేశ్వరావు, ఎండి యాకూబ్ ఆలీ, తుపూడి శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, శ్రీరాముల పెదులు, తదితరులు పాల్గొన్నారు.

### టిడిపి నాయకుడు బూరయ్యకు..

## సంతాపం తెలిపిన ఎమ్మెల్యే బండారు

**రావులపాలెం మార్చి 26 సూర్య న్యూస్:** ఇటీవల మరణించిన రావులపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పున్నపు సూర్యనారాయణ (బూరయ్య)



కు స్థానిక పార్టీ కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బూరయ్య పార్టీకి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. బూరయ్య మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. భౌతికంగా ఆయన మరణించినా బూరయ్య చేసిన సేవలు మరువలేనివని ఆయన చేసిన సేవలలో ఆయన బ్రతికే ఉంటారని పేర్కొన్నారు. బురయ్య కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని సత్యానందరావు తెలిపారు.

### లక్ష్మీపురం పంచాయతీ లో సమస్యలు

# పరిష్కరించాలి

**ఎమ్మెల్యేకీ వినతి పత్రం అందించినతెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు**

**ఎటపాక మార్చి 26 సూర్య న్యూస్** మండల పరిధిలో ని లక్ష్మీపురం పంచాయతీలో సమస్యలు పరిష్కరించాలని రంపచోడవరం ఏర్పాటు చేసినటువంటి ప్రజా దర్బార్ కార్యక్రమంలో వినతి



పత్రం అందించారు. ఈ కార్యక్రమం ఉద్దేశిస్తూ వినతిపత్రంలో కణితి మధు తెలియజేస్తూ. కృష్ణవరం పంచాయతీ కొత్తూరు గ్రామంలో పలుకు వాగు ప్రాజెక్టు నుంచి ఎడమ కాలువ తీస్తే సుమారు సుమారు 1000 ఎకరాలు నీరు అందుతుందని కన్నాపురం రంగాపురం పట్టుచీర లక్ష్మీపురం బూరువాయి రైతులు ఈ కాలువ ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఎడమ కాలువ తీసి రైతులను ఆదుకోవాలని కోరారు లక్ష్మీపురం పట్టుచీర గ్రామంలో అంగనవాడి నూతన బిల్డింగ్ నిర్మించాలని అలాగే మద్దిమడుగు పట్టుచీర గ్రామాలలో కరెంటు సమస్య తీర్చాలని కణితి మధు తెలియజేశారు. ఈ సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉండేటి వెంకన్న, ఉండేటి రమేష్, లక్ష్మీపురం పంచాయతీ మాజీ సర్పంచ్ పెనుబల్లి సీతయ్య, తెల్లం సత్యం, ముర్రం నాగరాజు, బాలరాజు బోడ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

### సోలార్ విద్యుత్ తో బిల్లుల భారం నుంచి

## ఉపశమనం పొందవచ్చు

**కొవ్వూరు మార్చి 26 సూర్య న్యూస్ :** జిల్లాలో ఉన్న కొవ్వూరు డివిజన్లో విద్యుత్ వినియోగదారులందరు రూఫ్ టాప్ సోలార్ ని ఏర్పాటు చేసుకుని విద్యుత్తు బిల్లుల భారం నుంచి ఉపశమనం పొందవచ్చునని కొవ్వూరు ట్రాన్స్కో ఏడిఈ నాయక్ అన్నారు



ఆయన బుధవారం నాడు కొవ్వూరు లోని మీడియాతో మాట్లాడుతూ గ్రీన్ రీవల్యూషనరీ లో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో సోలార్ ఎనర్జీ వినియోగం వల్లన కాలుష్యాన్ని నివారించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఏడీఈ తో పాటు ట్రాన్స్కో సిబ్బంది పాల్గొన్నారు.

# బయ్యారం మెయిన్ రోడ్డు ట్రాఫిక్ సమస్య పై అధికారుల నిర్లక్ష్యం..!

**షాపు యజమానులే.. ఫుట్ పాత్ ఆక్రమణ...పార్కింగ్ స్థలాలు లేక వాహనదారుల ఇక్కట్లు**

**ప్రమాదం జరిగితేనే.. ట్రాఫిక్ సమస్యలు పరిష్కరిస్తారా...?**

**మహబూబాబాద్ మార్చి 26 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలో ఇటీవల కాలంలో ట్రాఫిక్ సమస్య పద్మవ్యూహాన్ని తలపిస్తోందని వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారికి ఆనుకొని డ్రైనేజీ ఉన్న డ్రైనేజీలు దాటుకొని ప్రధాన రహదారికి పక్కనే టోకు వ్యాపారులు ఫుట్ పాత్ వ్యాపారులు నిత్యం వ్యాపారం చేస్తూ జీవనం వెళ్లదీస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపు యజమానులు..వారి ముందర స్తలంలో ఫుట్ పాత్ వ్యాపారం చేసే వారికి రోజు వారి కిరాయిలకు ఇస్తు రోడ్డు మరింత ఇరుకుగా మారడం జరుగుతుంది. ఇల్లందు - మహబూబా బాద్ ప్రధాన రహదారి నేషనల్ హైవే గా ప్రకటించినా.. వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. బస్టాండ్ సెంటర్ వాహనం తీసుకవచ్చి పార్కింగ్ చేద్దామన్నా..షాపుల, ఫుట్ పాత్ వ్యాపారాలు చేసే నిర్వాహకులు, వాహనదారుల ను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం. బయ్యారం, జగ్గుతండ పంచాయతీ అధికారులు ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించడం లేదనే పలువురు ఆరోపణలు చేస్తున్నాయి. రామాలయం సెంటర్ నుంచి జగ్గుతండ సంత రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా పెట్టె ద్విచక్ర వాహనాలు, తోపుడుబండ్లు, కూరగాయలు వ్యాపారాలు చేసుకునే వారు, ఫ్రూట్స్ షాప్ వారు రోడ్డు పైనే తమ వ్యాపారాలు కొనసాగిస్తూ ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. అధికారులు స్పందించి మెయిన్ రోడ్డు వ్యాపారాలు చేసే వారికీ వేరే దగ్గర స్థలం చూపించి బయ్యారం హైవే రోడ్డు పై ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులను స్థానిక



ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా యూనియన్ బ్యాంక్ సమీపంలో ద్విచక్ర వాహనాలు ఎక్కువగా ఉంచడంతో ట్రాఫిక్ సమస్య అధికమవుతోందని రోడ్డుకు అడ్డంగా పెట్టిన పలు ద్విచక్ర వాహనాల వల్ల వాహనదారులు,పాదాచరులకు ఇబ్బందిగా మారింది. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు. మెయిన్ రోడ్డు పై దుకాణాల ముందర తోపుడు బండ్లు పెట్టించి వారి దగ్గర నెలకు 3 నుంచి 4 వేలు కిరాయి వసూల్ చేస్తూ షట్టర్ యజమానులు ఎక్కువగా ట్రాఫిక్ అంతరాయానికి కారణం అవుతున్నారు. షట్టర్ ముందు మెయిన్ రోడ్డు పై తోపుడు బండ్లు పెట్టె వారి దగ్గర కిరాయి వసూల్ చేసి ట్రాఫిక్ కు ఇబ్బంది గురి చేస్తున్నారని సమాచారం. దుకాణదారులపై కేసును నమోదు చెయ్యాలని ప్రజలు కోరుకుంటున్నారు.



మెయిన్ రోడ్డు కు ఇరువైపులా డ్రైనేజి దాటకుండా దుకాణ వ్యాపారాలు నిర్వహించవలసి ఉండగా అవేమి పట్టవు అన్నట్లుగా రోడ్డే మాది అనే తంతుగా పలువురు వ్యవహరిస్తున్నారు. ఏదైనా రోడ్డు పై వెళ్లే వాహనం అదుపుతప్పి ప్రమాదంనకు గురి కాక ముందే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్తానిక జనం కోరుతున్నారు. ఆర్ అండ్ బీ,అధికారులు,పంజాయితీరాజ్, పోలీస్ అధికారులు దృష్టి సారించి మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని పలువురు వేడుకుంటున్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అరెస్టును
# తీవ్రంగా ఖండిస్తున్నాం

### జిల్లా అధ్యక్షురాలు పెనుకొండ సమన్వయకర్త కే.వి ఉషశ్రీ చరణ్

**సోమందేపల్లి మార్చి 26 సూర్య న్యూస్ :** పట్టణం లో వైయస్సార్ సర్కిల్ వద్ద పెనుకొండ డీఎస్పీ ఆధ్వర్యంలో బెంగళూరు నుండి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి స్వగృహానికి వెళు





తుండగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ని పోలీసులు అరెస్టు చేశారు. ప్రకాష్ రెడ్డి ని అరెస్ట్ చేయడంతో హుటాహుటిన అక్కడికి చేరుకున్న జిల్లా అధ్యక్షురాలు పెనుకొండ సమన్వయకర్త కె.వి ఉషశ్రీ చరణ్, ప్రకాష్ రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని, కూటమి ప్రభుత్వం వచ్చాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులపై, వైసీపీ నాయకులపై,వైసీపీ కార్యకర్తలపై, అక్రమ కేసులు బనాయిస్తూ అక్రమ అరెస్టులు చేస్తున్నారని, ఉషశ్రీ చరణ్ మండిపడ్డారు. ఇలాంటి అక్రమ అరెస్టులకు మేము బెదిరేది లేదని రాబోయే రోజులలో కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని సూపర్ సిక్స్ అని ప్రజలను మోసం చేసి ప్రజల ఓట్లతో గద్దెనెక్కి ప్రజలకు మోసం చేస్తున్నారని ఉషశ్రీ చరణ్ ఎద్దేవ చేశారు. ఇలాంటి అక్రమ అరెస్టులకు మేము భయపడమని కార్యకర్తలకు నాయకులకు మేము అండగా ఉంటామని రాబోయే రోజులలో కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని కె.వి ఉషశ్రీ చరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి డి.సి అశోక్, నాగినాయని చెరువు సర్పంచ్ ఆంజనేయులు నాయక్, డి.సి మారుతి, యాల్లారెడ్డి, ఎంపీటీసీ సాయిరాం, గూలూరు రమేష్, సూర్య ప్రతాప్ రెడ్డి, లాలేపల్లి రవీంద్రారెడ్డి, మాజీ డీలర్ బాబు ప్రసాద్, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న
# ఐదు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలి

### ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్

**హిందూపురం మార్చి 26సూర్య న్యూస్** నియోజకవర్గం పరిధిలోని పరిగి మండల కేంద్రంలోని పంచాయతీ కార్మికులకు పెండింగ్ లొ ఉన్న 5 నెలలు జీతాలు వెంటనే



ఇవ్వాలని పరిగి పంచాయతీ కార్యదర్శి నారాయణ కి బుధువారం వినతి పత్రం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకుడు వినోద్ మాట్లాడుతూ కార్మికులకు పెండింగ్లో ఉన్న ఐదు నెలలు జీతాలు ఉగాది మరియు రంజాన్ పండుగలు దృష్టిలో ఉంచుకొని వెంటనే వారి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్లో ఉన్న అరియర్స్ మరియు సబ్బులు నూని, పాదరక్షలు కార్మికులకు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శిని కోరారు. పండగలోపు జీతాలు చెల్లించకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి రెండు రోజుల్లోపు ఒక నెల జీతాన్ని కార్మికుల ఖాతాల్లో వేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు మారుతి రెడ్డి, ఏఐటియుసి పరిగి మండల కార్యదర్శి రామకృష్ణ, మండల అధ్యక్షులు రామాంజీనప్ప, పంచాయతీ కార్మికులు నరసింహప్ప, రామంజి, మంజునాథ్, ప్రశాంత్, గంగాధరప్ప, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చౌడేపల్లి డిప్యూటీ తాహాశిల్దార్ గా నందిని దేవి

**చౌడేపల్లి మార్చి 26సూర్య న్యూస్ :** మండల రెవిన్యూ కార్యాలయం లో తాహాశిల్దార్ హనుమంతు సమక్షం లో డిప్యూటీ తాహాశిల్దార్ గా బుదవారం నందిని దేవి బాధ్యతలు స్వీకరించారు. ఈవిడ పలమనేరు తాహాశిల్దార్ కార్యాలయం లో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పై డిప్యూటీ తాహాశిల్దార్ గా చౌడేపల్లి కి వచ్చారు. ఈ సందర్భము గా ఆవిడ మాట్లాడుతూ మండలం లో ఎన్నో భూ సమస్యలు ఉన్నట్లు మా దృష్టికి వచ్చిందని,వాటినన్నింటిని పరిష్కార దిశగా ముందుకు వెళ్తామని, ఎవరైనా సరే వచ్చి నేరుగా మీ సమస్యలను తెలియజేయవచ్చునని ఆవిడ అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి అక్రమ అరెస్టును
# ఖండించిన ఉషశ్రీ చరణ్

### ఫ్యాక్షన్ ను ప్రోత్సహిస్తున్న మంత్రి సవిత,పరిటాల సునిత

**సోమందేపల్లి మార్చి 26 సూర్య న్యూస్** రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి అక్రమ అరెస్టు ను మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఖండించారు.




బుధవారం సోమందేపల్లి మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద పోలీసులు ప్రకాశ్ రెడ్డిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన విషయం తెలుసుకున్న ఉషశ్రీ చరణ్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ గాండ్లపెంట, రొద్దం, రామగిరి ప్రాంతాలలో ఎంపీపీ ఎలక్షన్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో రామగిరి ఎంపీడీఓ కార్యాలయం వద్ద టిడిపి నాయకులు గూండాలతో కలిసి వైపిసి కార్యకర్తలపై దాడి చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. మరల రామగిరి ప్రాంతాలలో ఫ్యాక్షన్ ను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో టిడిపి ఎంపీపీ, జడ్పిటిసి ఎలక్షన్ ను బాయికాట్ చేశారని మరల టిడిపి అధికారంలోకి రాగానే కార్యకర్తలను భయపెట్టడం జరుగుతోందన్నారు. ప్రకాష్ రెడ్డిని అరెస్ట్ చేయడం మంత్రి సవితమ్మ, పరిటాల సునీత కుట్రలో భాగమేనని ప్రకాష్ రెడ్డి వెళుతున్న కారును ఆపి అరెస్టు చేయించడంపై వారే తెలపాలన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని గతంలో ఎలక్షన్ సమయంలో రాజకీయం చేయాలని మా జగన్మోహన్ రెడ్డి తెలిపారని, కానీ తెలుగుదేశం పార్టీ నాయకులు అడుగడుగునా రాజకీయాలు చేస్తున్నారని ప్రజాదర్బార్ లో సూపర్ సిక్స్ జీరో అయిపోయారని తెలిపారు. రాబోవు రోజులలో వైసిపి ప్రభుత్వం రానున్నదనే భయంతో టిడిపి ఎంపీపీ సీట్లను కైవసం చేసుకోవడం కొరకు ఇలాంటి ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటని తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రకాష్ రెడ్డి అరెస్టు పై వెంటనే స్పందించి,అలాగే ప్రకాశ్రెడ్డిపై కేసులు పెడితే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాల గుర్తింపు రద్దు చేయండి

### పిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్ర డిమెండ్

**గోరంట్ల మార్చి 26 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలోని నారాయణ ఇంగ్లీషు మీడియా పాఠశాలలో చదువుతున్న ఓ గిరిజన విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీపతిపై చర్యలు తీసుకొని నారాయణ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని పిఎస్ యూ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్ర ఒక ప్రకటనలో డిమెండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ సౌజన్యంతో నడుతున్న, లయోల పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలిపీ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్ర ఆ ప్రకటనలో తెలిపారు ఒకే వ్యక్తి గుప్పెట్లో రెండు పాఠశాలలు అనుమతి లేకపోయినా వసతిగృహం నిర్వహణ అధికారుల నిర్లక్ష్య ఫలితమే మొన్నటి ఘటన ఇటువంటి ప్రవర్తన కలిగిన వ్యక్తులను పాఠశాలకు దూరంగా ఉంచి విద్యార్థులను కాపాడాలి గోరంట్ల పట్టణంలోని నారాయణ మరియు లయోల పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్ర డిమాండ్ చేశారు. రెండు పాఠశాలలను ఒక వ్యక్తి గుప్పెట్లో పెట్టుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, అధికారుల అండతో విచ్చల విడిగా వ్యవహరిస్తున్నారు. ఆ పాఠశాలలపై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న కన్నెత్తి కూడా చూడలేదు అనుమతి లేకపోయినా వసతి గృహం నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. అడ్మిషన్లు వేరు,వేరుగా చేస్తూ బ్రాండ్ పేరు పాఠశాలకు చూపిస్తూ తల్లిదండ్రులను మోసగిస్తున్నారు ఈ పాఠశాలకు సంబంధించి బస్సు సరైన ఫిట్నెస్ లేక నడిరోడ్డు పైన ఆగిపోయింది. విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ 30 సీట్లున్న బస్సులో 60 మందిని తరలిస్తూ ఫీజులు పేరుతోఇష్టానుసారంగా వేధిస్తున్న పట్టించుకునే నాథుడే



లేడు. కమర్షియల్ బిల్డింగ్ లో పాఠశాలను నిర్వహిస్తూ తగిన అనుమతులు లేకున్నా అధికారులు కన్నెత్తి కూడా చూడరు. అధికారుల నిర్లక్ష్యాన్ని అసరా చేసుకొని విచ్చలవిడి ప్రవర్తనతో రెచ్చిపోతున్నారు ఎవరు ఏం చేయలేరు అన్నట్లుగా ఆ ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్నారు బిడ్డలతో సమంగా చూడాల్సిన విద్యార్థులతో వెకిలి చేష్టలు చేస్తున్నాడు. అటువంటి ఆలోచనలు, ప్రవర్తన కలిగిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా ఆ వ్యక్తిని పాఠశాలలకు దూరంగా పెట్టాలి లేనిపక్షంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆందోళన తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## నీటి సమస్య తీర్చిన ఆరోగ్యశాఖ మంత్రి
# సత్య కుమార్ యాదవ్

**ధర్మవరం మార్చి 26 సూర్య న్యూస్** పట్టణంలో 28వ వార్డు రెండు నెలలుగా నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం బుధవారం నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్



బాబు బోరు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ, ప్రజలకు తాగునీటి కొరత ఉండకూడదని, వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇక్కడ నీటి సమస్య తీవ్రంగా మారింది. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలనే లక్ష్యంతో మంత్రిగారి ఆదేశాల మేరకు తక్షణ చర్యలు చేపడుతూ 28వ వార్డు ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఈ బోరు ఏర్పాటు చేయబడిందని హరీశ్ బాబు తెలిపారు. ఇది మొదటి అడుగు మాత్రమే, భవిష్యత్తులో దీర్ఘకాలిక పరిష్కారానికి మరిన్ని ప్రణాళికలు రూపొందించేందుకు కృషి చేస్తున్నాం, అని అన్నారు. ప్రాంత ప్రజలు వారి నీటి సమస్యను పరిష్కరించి బోర్ వేసి నీటి సదుపాయం కల్పిస్తున్న, ఆరోగ్య శాఖ మంత్రి కుమార్ యాదవ్ గారికి మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో మరిన్ని ప్రాంతాలలో నీటి సమస్యను పూర్తిగా నివారించేందుకు కృషి చేస్తామని హరీశ్ బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజ్ ప్రకాష్, చిలకల సుధాకర్, వన్ను శ్రీరాములు, బీజేపీ పూలకుంట మహేష్, రిపన శ్రీరాములు, పవన్ కుమార్ రెడ్డి, రవీంద్రారెడ్డి, నాగమణి, సరస్వతి, నరసింహులు, ఆదిరెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రతలో మరో ముందడుగు వేసిన
# ధర్మవరం మున్సిపాలిటీ..

### మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్

**ధర్మవరం మార్చి 26 సూర్య న్యూస్:** పట్టణ పరిశుభ్రతలో ధర్మవరం మున్సిపాలిటీ మరో ముందడుగు వేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ




సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతకు చెత్త వేసుకునే బండ్లు ఎంతో ముఖ్యమని వారు తెలిపారు. ఇందులో భాగంగానే ఇటీవల 40 పుష్కార్డ్ బండ్లను తెప్పించడం జరిగిందని, వాటిని 40 వార్డులకు పంపించడం జరిగిందన్నారు. ఇంకనూ 60 పుష్కార్డ్ బండ్లు వస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా వీల్ బరస్ బండ్లు కూడా 100 వస్తున్నాయని తెలిపారు. దీని ద్వారా రోడ్డుపైన వేసిన చెత్త ఎప్పటికప్పుడు శుభ్రం చేసే అవకాశం వస్తుందని తెలిపారు. అంతేకాకుండా పారిశుద్ధ్య కార్మికులను దృష్టిలో పెట్టుకొని ఇటీవలే 47 మందికి పురుషులకు రెండు యూనిఫార్ములు మహిళలకు రెండు చీరలు తోపాటు సామాగ్రి పనిముట్లు కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం పట్టణ పరిశుభ్రతకు పనిముట్లు కొరత తీరిందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. పట్టణ పరిశుభ్రతకు మునుముందు కూడా మరింత కృషి చేస్తామని తెలిపారు.

## నవోదయ పరీక్ష ప్రవేశాల్లో సీటు సాధించిన
# శ్రీ రాఘవేంద్ర నవోదయ కోచింగ్ సెంటర్ విద్యార్థి

**మంత్రాలయం మార్చి 26 సూర్య న్యూస్ :** స్థానిక శ్రీ రాఘవేంద్ర నవోదయ కోచింగ్ సెంటర్లో అభ్యసించిన వీర బ్రహ్మయ్య కుమారుడు కంసాలి జితేంద్ర ఈ సంవత్సరం



నిర్వహించిన ప్రవేశ ఫలితాలను ఉత్తమ మార్కులను సాధించి సీటు సంపాదించాడు. విద్యార్థి స్థానిక గ్లోబల్ జీనియస్ స్కూల్ నందు ఐదవ తరగతి చదువుతున్నాడు. ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్ డైరెక్టర్ రాఘవేంద్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కూడా ఉత్తమ శిక్షణను ఇచ్చి విద్యార్థులను తమ కోచింగ్ సెంటర్ ద్వారా అభివృద్ధి చెందేలా చూస్తామని తెలిపారు . ఇలాగే మున్ముందు నిర్వహించే ప్రవేశ ఫలితాలను కూడా తమ విద్యార్థులను తీర్చిదిద్దుతామని తెలియజేశారు. సీటు సాధించిన విద్యార్థిని స్కూల్ హెచ్ఎం శృతికరణం మరియు శ్రీ రాఘవేంద్ర నవోదయ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ %ూ%. రాఘవేంద్ర విద్యార్థిని అభినందించారు.

## ప్రతిఘటించకపోతే...
# మాలల ఉనికికి ముప్పు తప్పదు

### రాక్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్. ఎస్. రత్నాకర్

**కాకినాడ బ్యూరో మార్చి 26సూర్య న్యూస్** ఎస్సీ రిజర్వేషన్ ప్రక్రియలో ఏ.బి.సి వర్గీకరణ అంశం లో మాలలకు తీరని అన్యాయం జరిగిందని ఈ వర్గీకరణ ను ఆర్డినేన్స్ చేయకుండా



రాష్ట్ర ప్రభుత్వం శాసన సభలో హడావిడిగా ఆమోదం చేయడం వెనుక రాష్ట్ర ప్రభుత్వం మాలల పై ఉన్న అక్కసు స్పష్టం చేస్తుందని ఈ దుర్మార్గపు చర్యను మాలలు ప్రశ్నించి ప్రతిఘటనకు సన్నద్ధం కాకపోతే మొత్తం రాష్ట్రంలో మాలల ఉనికి ప్రమాదంలో పడుతుందని రాక్స్ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్. ఆర్. ఎస్ రత్నాకర్ విజ్ఞప్తి చేసారు. మంగళవారం జిల్లాకలెక్టర్ కార్యాలయం ప్రాంగాణంలో మీడియా తో మాట్లాడుతూ కేవలం తెలుగు దేశం ప్రభుత్వం మాలలను టార్గెట్ చేసి చేస్తున్న దుర్మార్గమైన ఎస్సీ వర్గీకరణను మాలలు దైర్యం గా ఎదుర్కొనక పోతే మాలల మనుగడ నిర్వీర్యం అయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఇప్పటికైనా మాలలు సంఘటితమై దైర్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభీంచాలని సూచించ్చారు. ప్రభుత్వం, పోలీసులు చేపట్టే ఆక్రమ అరెస్టులకు భయపడకుండా రోడ్డెక్కితే ప్రభుత్వం దిగివచ్చి వర్గీకరణ అంశం పై పునఃపరిశీలించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా జరిగిన అన్యాయాన్ని ఎదురించి నిలబడి పోరాడితేనే న్యాయం జరుగుతుందని ఇందుకు గాను పోరాడుతున్న మాలలకు అండగా రాక్స్ ఉంటుందని డాక్టర్ ఆర్. ఎస్ రత్నాకర్ తెలిపారు.

# అభాగ్యుల జీవితాల్లో కాంతిరేఖ సీఎం సహాయనిధి

### లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొండబాబు

**కాకినాడ బ్యూరో మార్చి 26 సూర్య న్యూస్** అభాగ్యుల జీవితాల్లో కాంతిరేఖలా సీఎం సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని కాకినాడ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు మేలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మన ముఖ్యమంత్రి చంద్రన్న అడిగిన వెంటనే అపన్న హస్తం అందేలా చర్యలు తీసుకుంటున్నారని వైద్య ఖర్చులు భారమై ఆర్థిక స్థోమత లేని అనేకమంది పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో భరోసానిస్తుందని తెలిపారు. కాకినాడ నియోజకవర్గానికి సంబంధించి 8 మంది లబ్ధిదారులకు 6 లక్షల 15 వేల రూపాయలు అందించారన పేద ప్రజలకు నేనున్నానంటూ చేయూత అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వ



నేతృత్వంలో రాష్ట్రంలోకి దేశ, విదేశీ పెట్టుబడులు వస్తున్నాయని లక్షలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అరదాడి శివ, పిర్ల లక్ష్మీ ప్రసన్న, గురుసు దుర్గారావు, సంఘాని నాగూర్, పిన్నంరెడ్డి బుజ్జి, పట్టా శేఖర్, తిప్పాని విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి

**ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**

**ఎక్కడ చిన్న సమస్య ఉన్నా వెంటనే స్పందించాలి**

**పెండింగ్ లో ఉన్న పథకాలను పూర్తి చేసే విధంగా చర్యలు**

**ప్రతి గ్రామానికి తాగునీరు అందేలా చూస్తామన్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

**శ్రీ సత్యసాయి బ్యూరో మార్చి 26 సూర్య న్యూస్** వేసవి కాలం నేపథ్యంలో రాప్తాడు నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని



ఆర్.డబ్ల్యూ.ఎస్.అధికారులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని క్యాంపు కార్యాలయంలో ఆర్.డబ్ల్యూ.ఎస్ ఈ.ఈలు, డీఈలు, ఏఈలు ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు గురించి ఆరా తీశారు. ఎక్కడెక్కడ సమస్య ఉందని.. ఆ గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి నిధులు ఉన్నాయా లేదా అన్నది అడిగి తెలుసుకున్నారు. ఈ మూడు నెలలు జాగ్రత్తగా పని చేయాల్సి ఉంటుందని.. గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందనే ఫిర్యాదు ఎక్కడా రాకూడదన్నారు. కింది స్థాయి సిబ్బందికి కూడా మీరు ఆదేశాలు ఇవ్వాలని.. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించేలా చూడాలన్నారు. నియోజకవర్గంలో ఈ వేసవిలో 36పంచాయతీలలో ఉత్పన్నమయ్యే త్రాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకొనే చర్యలు గురించి అలాగే ధర్మవరం నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలం కేంద్రంలో త్రాగునీటి సమస్య పరిష్కారం గురించి పరిటాల శ్రీరామ్ చర్చించారు. మరోవైపు పెండింగ్ లో ఉన్న తాగునీటి పథకాల గురించి కూడా ఎమ్మెల్యే సునీత సమీక్ష నిర్వహించారు. జలజీవన్ పథకం ద్వారా పీఏబీఆర్ నుంచి రాప్తాడు నియోజకవర్గంలో 97కోట్లతో 48గ్రామాలకు, 310కోట్లతో 42గ్రామాలు, కాలనీలకు మొత్తం 407కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. ఆత్మకూరు మండలంలో 25గ్రామాలు, అనంతపురం రూరల్ మండలంలో 39గ్రామాలు, కాలనీలు, రాప్తాడు మండలంలో 26గ్రామాలు ఇలా మొత్తం 90గ్రామాలకు ప్రతి ఇంటికి కొళాయి ద్వారా త్రాగునీరు ఇవ్వాలనే పథకం రూపొందించినట్టు వివరించారు. ఒక మనిషికి ఒకరోజుకు 55లీటర్ల నీళ్లు ఇచ్చే ఉద్దేశ్యంతో 2058వ సంవత్సరం వరకు పెరిగే జనాభాకు అనుగుణంగా ప్రణాళికలు చేసినట్టు వివరించారు. ఈ పనులను మూడేళ్లలో పూర్తి చేసే విధంగా పనులు చేపట్టినట్టు వివరించారు. 97కోట్లతో 48గ్రామాలకు తాగునీరు అందించే పనులు ఈ వేసవిలోపు పూర్తి చేయాలన్నారు. ఈ స్కీం పరిధిలో పైప్ లైన్స్ ఏర్పాటు లో ఉన్న అడ్డంకులను పరిష్కరించామని చెప్పారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాలకు తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

### ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన...
# ముస్లిం మైనార్టీ నాయకులు

**హొళగుంద మార్చి 26 సూర్య న్యూస్:** హొళగుంద ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై జి. దిలీప్ కుమార్ ను మండల తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ



నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి, శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు పరిరక్షించాలని ఎస్సై దిలీప్ కుమార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ సుభాన్, సిబిఎన్ ఆర్మీ మోయిన్,వాహీద్,సుబాన్, బి.అబ్దుల్ రెహిమాన్, జాకీర్,సలీం,ఎస్సై దిలీప్ కుమార్ ను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

### కష్ట సమయాల్లో సీఎంఆర్ఎఫ్
# పేదల్ని ఆదుకుంటోంది

**అడిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు సాయం చేస్తున్నారు**

**16మందికి 22.66లక్షల రూపాయల సాయం**

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**శ్రీ సత్యసాయి బ్యూరో మార్చి 26 సూర్య న్యూస్** ఆరోగ్య శ్రీ వర్తించక.. ప్రైవేటు ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు ఖర్చు చేసి ఇబ్బందుల్లో ఉన్న వారిని సీఎంఆర్ఎఫ్ ఆదుకుంటోందని రాప్తాడు






ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని పలువురికి రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఇందులో కనగానపల్లి మండలంలో 8మందికి 11లక్షల 63వేలు, చెన్నేకొత్తపల్లి మండలంలో ఒకరికి 15 వేలు, రామగిరి మండలంలో 7మందికి 10లక్షల 88వేల రూపాయలు చొప్పున 16మందికి 22లక్షల 66వేల రూపాయల చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేకంగా ధన్యావాదాలు తెలియజేశారు. సీఎంఆర్ఎఫ్ విషయంలో రాప్తాడు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున సాయం చేస్తున్నారన్నారు. పేదలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరయ్యేలా చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారి కోసం సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. అయితే దరఖాస్తు చేసుకునే వారు నిబంధనల ప్రకారం ఉండాలని సూచించారు. ఇప్పటికే వైద్యం కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని.. పేదల ఆరోగ్యం విషయంలో సీఎం చంద్రబాబు డబ్బు చూడటం లేదని ఎమ్మెల్యే సునీత అన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఇబ్బంది ఉన్నా.. సీఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

## నేడే చింతలాయపల్లిలో పవర్ ప్రాజెక్టు కోసం ప్రజాభిప్రాయ సేకరణ

**యాడికి మార్చి 26 సూర్య న్యూస్ :** మండలంలోని చింతలాయపల్లి గ్రామంలో గురువారం పంపుడ్ స్టోరేజ్ ప్రాజెక్టు మీద ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నామని



తాసిల్దార్ ప్రతాపరెడ్డి తెలియజేశారు . రెవిన్యూ డివిజనల్ అధికారి గుంతకల్ వారి సమక్షంలో ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఉదయం 10 గంటలకు రచ్చకట్ట కుందనకోట గ్రామంలో మరియు 11:30 గంటలకు చింతలాయపల్లి గ్రామంలోని చౌడేశ్వరి దేవాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఈ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశాలలో కొందనకోట మరియు చింతలయపల్లి గ్రామంలో రైతులు అందరూ తప్పనిసరిగా హాజరై తమ తమ అభిప్రాయాలు తెలియజేయాలని తాసిల్దార్ ప్రతాపరెడ్డి తెలియజేశారు.

### వాహనదారులకు నాణ్యమైన...
# పెట్రోల్ డీజిల్ పంపిణీ చేయాలి : ఆర్డీవో మహేష్

**ధర్మవరం మార్చి 26 సూర్య న్యూస్:** వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్ డీజిల్ పంపిణీ చేయాలని, వాటర్ బాటిల్, డ్రమ్ములలో డీజిల్ పెట్రోల్ వేస్తే కఠిన చర్యలు తప్పవు అని ఆర్డిఓ మహేష్, డిఎస్ఓ వంశీ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని దుర్గమ్మ గుడి వెనుక భాగానగల భారత్ పెట్రోల్ బంకును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంకులు పలు రికార్డులను వారు పరిశీలించారు. రోజువారి వివరాలను రిజిస్టర్లో రాయడం లేదని, స్టాకు కు, విక్రయానికి, మిగిలిన దానికి సరిగ్గా రిజిస్టర్ లో తప్పనిసరిగా రాయాలని తెలిపారు. అదేవిధంగా త్రాగునీరు లేదు అని, వాహనదారులకు ఉచితంగా అందించే గాలి పంపు కూడా లేదని, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటం చూసి, మండిపడ్డారు. చట్టం ప్రకారం ప్రతి పెట్రోల్ బంకులో త్రాగునీరు, ఉచితంగా గాలి, టాయిలెట్లు ఉండాలని తెలిపారు. పెట్రోల్ బంక్ అపరిశుభ్రతంగా ఎందుకు ఉందని వారు ప్రశ్నించారు. అదేవిధంగా అగ్నిమాపక పరికరాలు అన్నీ కూడా ఒక మూలన పెట్టడం, పనిచేయని గాలి మిషన్ చూసి వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తదుపరి పెట్రోలు, డీజిల్ స్టాక్ ను స్వయంగా రికార్డులు ప్రకారము ఉన్నాయా లేదా పరిశీలించారు. మీటర్ రీడింగ్, ట్యాంక్ రీడింగ్ కూడా





వారు పరిశీలించారు. పెట్రోలు డీజిల్ లో కల్తీ ఉందా లేదా అనే విషయమై ఫిల్టర్ పేపర్ ద్వారా పరిశీలించి, కల్తీ లేదని స్పష్టం చేశారు. పెట్రోలు, డీజిల్ కొలతను కూడా వారు పరిశీలించారు. రికార్డులు ఎప్పటికప్పుడు తప్పనిసరిగా రాయాలని సూచించారు. అదేవిధంగా రోజువారి పెట్రోల్ వివరాలను కూడా రిజిస్టర్లో ఎందుకు రాయలేదని వారు ప్రశ్నించారు. మరోసారి తనిఖీకి వచ్చినప్పుడు రికార్డులు, తదితర విషయాలన్నీ కూడా స్పష్టంగా ఉండాలని లేనియెడల మీ పెట్రోల్ బంకు పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెట్రోల్ బంక్ యజమాని లేకపోవడంతో, సిబ్బంది ద్వారానే అన్ని విషయాలు అడిగి తెలుసుకుని, కొన్నింటిని ప్రయోగాత్మకంగా సిబ్బంది ద్వారా తనిఖీ చేయడం జరిగింది. అనంతరం డిఎస్ఓ, ఆర్డీవో మాట్లాడుతూ వాహనదారులు ఎవరు కూడా వాటర్ బాటిల్, ప్లాస్టిక్ చిన్న డ్రమ్ములలో వేసుకోరాదని, ఎక్కడైనా ఏదైనా ప్రమాదం జరిగితే బాదులు పెట్రోల్ బంక్ వారే అవుతారని తెలిపారు. పెట్రోల్ బంకును నియమ నిబంధనలు ప్రకారం నడుపుకోవాలని మరోసారి సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో ధర్మవరం సిఎస్డిటి సురేంద్ర నాథ్,డిప్యూటీ ఎమ్మార్వోసురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

### ఇ-పాలన మీకోసం...
# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**మంత్రాలయం మార్చి 27 సూర్య న్యూస్** మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి మంత్రాలయం ప్రజలు మారు మూల గ్రామాల నుండి వచ్చి అధికారులకు తమ





సమస్యలపై అర్జీలను ఇచ్చేందుకు వ్యయప్రయాసలకు గురవుతున్నారు అని తెలుసుకొని అర్జీ దారుడు ఇచ్చిన అర్జీని పరిష్కరించవలసిన అధికారికి పంపిన తరువాత 7 రోజుల నుండి 10 రోజుల లోపు ఆయా అర్జీ లని వారు పరిష్కరించుటకు 3 నెలలు నుండి 6 నెలల సమయం పడుతున్నదని అర్జీదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పదే పదే తిరుగుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ వారికి ఇబ్బంది కలగకూడదు అని సీఎం నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు ప్రజా సమస్యలను అధికారులు తెలుసుకొనుట మరియు పరిష్కరించుటలో సమస్యగా ఉన్న ఈ పద్దతిని మార్చుటకు. ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కరించబడాలి అంటూ మరియు ప్రజా సమస్యల పై ప్రభుత్వ అధికారులకు బాధ్యత పెరుగాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మొదటి సారిగా రాష్ట్ర స్థాయి నుండి మండల స్థాయి మరియు గ్రామ స్థాయి అధికారుల వరకు అనుసంధానం చేస్తూ ప్రజల నుండి స్వీకరించే అర్జీలను ఆన్ లైనులో కంప్యూటరీకరించే కార్యక్రమమైన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ' మీకోసం ' ఏర్పాటుచేసి ప్రజల నుండి వచ్చే అర్జీ వివరములు, వాటి స్థితి మరియు పరిష్కార వివరములు సంక్షిప్త సందేశాలు మరియు ఆన్ లైన్ ద్వారా తెలుసుకొని సత్వర పరిష్కారం నిర్వహించడం లో కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందని మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ ప్రజా సమస్యలు తెల్సుకొని వాటిని పరిష్కరించే విధంగా ప్రజా వేదికగా ముందుకుపోతున్నా అంటూ మీడియా వేదికగా ప్రజలకు తెలియజేసారు.

## మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి అరెస్టు

**సోమందేపల్లి మార్చి 26 సూర్య న్యూస్** రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిని సోమందేపల్లి పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు.రామగిరి ఎంపీడీఓ



కార్యాలయం వద్ద టీడీపీ, వైసిపి శ్రేణుల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో వైసీపీ శ్రేణులకు మద్దతుగా బెంగళూరు నుంచి రామగిరి కి వెళుతున్న ప్రకాశ్ రెడ్డిని సోమందేపల్లి జాతీయ రహదారిపై డీఎస్పీ వెంకటేశ్వర్లు అదుపులోకి తీసుకున్నారు. మీరు అక్కడికి వెళ్తే లా అండ్ ఆర్డర్ ప్రాంబ్లం వస్తున్నదని డీఎస్పీ ఆయనకు చెప్పి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు.ఈ విషయం తెలుసుకున్న స్థానిక మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ కు తరలి వచ్చారు.

### కేంద్ర ప్రభుత్వ గుర్తింపు కార్డు కోసం...
# రైతులు దరఖాస్తు చేసుకోండి

**యాడికి మార్చి 26 సూర్య న్యూస్ :** కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం రైతులకు కొత్తగా ఆధార్ కార్డు లాగా గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుందని



రైతులందరూ ఈ కార్డుకు అప్లై చేసుకొని కార్డును పొందాలని మండల వ్యవసాయ అధికారులు తెలియజేశారు. ఈ కార్డు వల్ల ఉపయోగం కేంద్ర ప్రభుత్వ పథకాలు గాని రాష్ట్ర ప్రభుత్వ పథకాలు గాని రైతులకు నేరుగా లబ్ధి పొందడం కోసం అలాగే పారదర్శకత పాటించడం కోసం ఈ గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుంది. ఈ గుర్తింపు కార్డు వల్ల రైతులకు ఎటువంటి సాంకేతిక లోపాలు లేకుండా ప్రభుత్వం ఏదైనా పథకం విడుదల చేసినట్లయితే రైతుల బ్యాంక్ అకౌంట్ ఖాతాలలో నేరుగా జమ కావడం జరుగుతుంది. ఈ గుర్తింపు కార్డు ద్వారానే రైతులకు పిఎం కిసాన్ పథకం, బ్యాంకు రుణాలు, పెట్టుబడి రాయితీలు, వివిధ రకాల సబ్సిడీలు పంపిణీ చేయడం జరుగుతుంది. కావున రైతులందరూ గుర్తింపు కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరడమైనది ఇందు కొరకు మీరు ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదు. దరఖాస్తు చేసుకోవడానికి వెళ్ళినప్పుడు మీ ఆధార్ కార్డు, మీ ఆధార్ కార్డు లింక్ అయినా మొబైల్, పట్టాదారు పాస్ పుస్తకం తప్పనిసరిగా తీసుకువెళ్లాలి.ఈ నెల 31 వరకే చివరి రోజు అని తెలియ చేశారు కాబట్టి రైతు గుర్తింపు కార్డు ఎవరు అయితే ఇంక చేయించు కోలేదో వారు అందరూ రైతు గుర్తింపు కార్డులు చేయించు కోవాలి అని మండల వ్యవసాయ అధికారులు తెలియజేశారు.

### ఏకగ్రీవంగా ఏపిజిఈఏ...
# కాకినాడ తాలూకా సంఘం ఎన్నికలు

**కాకినాడ బ్యూరో మార్చి 26 సూర్య న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపిజిఈఏ) కాకినాడ తాలూకా సంఘం ఎన్నికలు కోర్టు కాంప్లెక్ ఆవరణలో ఉన్న కాకినాడ



జిల్లా సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జగన్నాథం, కార్యదర్శి జ్యోతుల రాంబాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ రత్నరాజు అధ్యక్షతన జరిగింది. దీనిలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఏపిజిఈఏ కాకినాడ తాలూకా సంఘం అధ్యక్షుడుగా గోవాల సతీష్ కుమార్ బి.సి. వెల్ఫేర్, కార్యదర్శిగా బి. ప్రభారాణి వైద్య ఆరోగ్య శాఖ, అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.వి. కృష్ణ పి.అర్. జూనియర్ కాలేజ్, కోశాధికారిగా ఎం. సూర్యబాబు సేల్ టాక్స్, కార్యనిర్వాహక కార్యదర్శిగా కారపు సూర్య శివ ప్రసాద్ బి.సి. వెల్ఫేర్, వైస్ ప్రెసిడెంట్ జి. శ్రీదేవి సేల్ టాక్స్, డాక్టర్ కె.ఎస్. సునీత వైద్య ఆరోగ్య, ఈ.ఎస్.వి. పట్టాభిరామయ్య పంచాయతీ రాజ్, ఎన్. అనంతలక్ష్మి జి.జి.హెచ్, ఐ.కె. రాంజీ అర్బన్ డెవలప్మెంట్, డాక్టర్ శైలజ జి.జి.హెచ్, మహంతి యామినీ ప్రత్యూష కమర్షియల్ టాక్స్, ఉప కార్యదర్శులుగా వై. నరేష్ కుమార్ జిల్లా పరిషత్, వి.వి.ఎల్. నరసింహ రావు ఐ.టి.ఐ., కె.వి. ఇందిరా భాను జిల్లా పరిషత్, కె. శ్రీనివాస యాదవ్ అర్.డబ్ల్యూ.ఎస్, కె. విజయ సారథి వైద్య ఆరోగ్య, జె. ఉదయ్ సాప్రమాట్,రిజిస్ట్రేషన్, వరదా సురేష్ అర్బన్ డెవలప్మెంట్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కాకినాడ తాలూకా కమిటీనీ ఉద్దేశించి ఎన్నికైన ప్రతీ సభ్యుడు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వల్ల ఉద్యోగులకు ఒనగూరే ప్రయోజనాలు వివరించి జిల్లా సంఘాన్ని బలోపేతం చేసేందుకు ఒక్కొకరు అయిదు మంది సభ్యులను చేర్చాలని కోరుతూ రాష్ట్రంలో కె.అర్. సూర్యనారాయణ నాయకత్వానికి మరింత బలం చేకూర్చాలని కోరారు.

# నారాయణ, లయోల పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

**: పీ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు నరేంద్ర**

**ధర్మవరం మార్చి 26 సూర్య న్యూస్** పట్టణం లో పీ ఎస్ యు కార్యాలయం పత్రిక సమావేశంలో పీ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు నరేంద్ర, మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల పట్టణంలోని నారాయణ మరియు లయోల పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తోంది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ నారాయణ మరియు లయోల ఆ రెండు పాఠశాలలను ఒక వ్యక్తి గుప్పెట్లో పెట్టుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ,అధికారుల అండతో విచ్చల విడిగా వ్యవహరిస్తున్నారు. ఆ పాఠశాలలపై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న కన్నెత్తి కూడా చూడలేదు అనుమతి లేకపోయినా వసతి గృహం నిర్వహిస్తూ విద్యార్థులను ఇష్టానుసారంగా సెలవు రోజుల్లో మరియు సమయపాలన లేకుండా క్లాసులు పేరుతో హింసిస్తూ చెప్పిందే వేదం గా వ్యవహరిస్తున్నారు. ఈ పాఠశాలకు సంబంధించి బస్సు నడిరోడ్డు పైన ఆగిపోయింది. విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురి చేస్తూ



30 సీట్లున్న బస్సులో 60 మందిని తరలిస్తూ ఫీజులు పేరుతో ఇష్టానుసారంగా వేధిస్తున్న పట్టించుకునే నాథుడే లేదు. కమర్షియల్ బిల్డింగ్ లో పాఠశాలను నిర్వహిస్తూ తగిన అనుమతులు లేకున్నా అధికారులు కన్నెత్తి కూడా చూడరు.అధికారుల నిర్లక్ష్యాన్ని అసరా చేసుకొని విచ్చలవిడి ప్రవర్తనతో రెచ్చిపోతున్నారు ఎవరు ఏం చేయలేరు అన్నట్లుగా ఆ ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్నారు బిడ్డలతో సమంగా చూడాల్సిన విద్యార్థులతో వెకలి చేష్టలు చేస్తున్నాడు. అటువంటి ఆలోచనలు, ప్రవర్తన కలిగిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా ఆ వ్యక్తిని పాఠశాలలకు దూరంగా పెట్టాలి లేనిపక్షంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆందోళన తీవ్రతరం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపి అయ్యన్న నరసింహ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## టిడిపి నాయకులు ఆధ్వర్యంలో సభ్యత్వ కార్డులను పంపిణీ

**రంపచోడవరం /దేవీపట్న మార్చి26సూర్య న్యూస్:** దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాక కార్యదర్శి & క్లస్టర్ ఇంచార్జి మాగాపు బాబురావు ఆధ్వర్యంలో మండల పార్టీ ప్రెసిడెంట్ మరిశెట్ల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఆయా గ్రామాల నాయకులకు టిడిపి సభ్యత్వ కార్డులకు సంబంధించిన పోలింగ్ బూత్ వారీగా ఉన్న బాక్సులను అందించడం జరిగింది.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోళ్ళ చంటిబాబు చవలం శివరామకృష్ణ, మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్రావు, ముండ్రు మధుసూదన్ రావు, నియోజవర్గ మీడియా కోఆర్డినేటర్ కేసవరపు చంద్రకుమార్ (పండు), మాజీ ఎంపీటీసీలు చారపు రాంబాబు, ముచ్చు చిన్ని, కొత్తపల్లి అన్నారం, కీర్తి గంగరాజు, పిరుగాని యేసు, జోగి వెంకట్రావు, పల్లపాటి నాగేశ్వరరావు,కాళ్ల సత్యం రాజు, సామిరెడ్డి రామకృష్ణ, సింగరాజు,బాపన్న దొర, పుట్టపల్లి మల్లేశ్వర రావు,కుంజం తాతాజీ, నాగబాబు దొర మరియు యూనిట్ ఇన్చార్జ్ లు,బూత్ ఇన్చార్జ్ లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మా బజారుకు సిమెంట్ రోడ్డు వెయ్యరా...!

### కాకతీయ నగర్ కాలనీ వాసుల ఆవేధన

**మహబూబాబాద్ మార్చి 26 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలో కాకతీయ నగర్ కాలనీలోని సీసీ రోడ్డు నిర్మాణంలో మా బజారు పై వివక్ష ఎందుకని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దువా శ్రీకాంత్ మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిందంటే బురదమయంతో ఉంటుందని బయ్యారం గ్రామం ఏర్పడి నప్పటినుండి మా కాలనీ ఉందని అయినా పాలకుల వివక్షతో మా బజారుకు సిమెంట్ రోడ్డు వేయకుండా పక్షపాతం చూపుతున్నారని కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు.ఇండ్లు లేని రియల్ ఎస్టేట్ భూములకు ఖాళీ ప్లాట్లు చేసిన ప్రాంతాలలో సిసి రోడ్లు వేసి బిల్లులు చేసుకున్న కాంట్రాక్టర్లు నిత్యం రద్దీగా ఉండే స్థానికులు తిరిగే మా బజారులో మాత్రం సిసి రోడ్డు వేయకపోవడం ఏమిటని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు వివక్షమాని,ప్రజా ప్రతినిధులు మాపై కరుణించి సిమెంట్ రోడ్డు వేయాలని వారు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో భద్రమ్మ,కాసం ఉమా, సుజాత, కళమ్మ, వెంకటప్పులు,రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



### వాటర్ ట్రీట్మెంట్ ప్లంట్ ను పర్యవేక్షించిన

## మున్సిపల్ చైర్ పర్సన్

**హిందూపురంమార్చి 26సూర్య న్యూస్ :** స్థానిక పురపాలక సంఘం పరిధిలో కొల్లకుంట దగ్గర ఉన్న వాటర్ ట్రీట్మెంట్ ప్లాంటు ని మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ మరియు మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు పర్యవేక్షించారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుండి వచ్చే నీటిని ఫిల్టర్ బెడ్స్ ద్వారా పరిశుద్ధ పరిచి పుర ప్రజలందరికీ నీటిని సరఫరా చేసే ప్రక్రియను పరిశీలించారు. ప్రస్తుతం హిందూపురం కి 9ఏం ఎల్ డి నుండి 10ఏం ఎల్ డి వరకు నీరు సరఫరా జరుగుతుంది. ఫిల్టర్ బెడ్స్, శుద్ధి యంత్రాలు మరియు మోటర్లను మరమ్మత్తులు చేపించి, ఇక నుండి 15ఏం ఎల్ డి నుండి 16ఏం ఎల్ డి వరకు నీటి సరఫరా జరుగునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఈ.లు, మోహన్, అనందరాజు, ఎమ్.హెచ్.ఓ. శోభన్ రెడ్డి, ఏ.ఈ. శంకర్,తదితరులు పాల్గొన్నారు.





## ఆలూరు పంచాయతీ వేలంలో పెరిగిన ఆదాయం


### - డి ఎల్ పి ఓ వీరభద్రప్ప

**ఆలూరు (రూరల్) మార్చి 26 సూర్య న్యూస్:** ఆలూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ మార్కెట్లకు బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో పత్తికొండ డివిజనల్ స్థాయి డి ఎల్ పి ఓ వీరభద్రప్ప ఆద్వర్యంలో పోలీసు బందోబస్తు నడుమ వేలం పాటలను నిర్వహించారు. దినసరి కూరగాయల మార్కెట్ గత ఏడాది రూ.2.63 లక్షలకు పలికగా నేడు అదే వేలాన్ని వెంకటలక్ష్మీ రూ.6.58 లక్షలకు దక్కించుకున్నారు.వారపు సంత మార్కెట్ ను గత ఏడాదిరూ.2.11 లక్షలు పలుకగా,నేడు నాగరాజు రూ.రూ.4.40 లక్షలకు దక్కించుకున్నారని,బస్టాండ్ ను గత ఏడాదిరూ.3.5 లక్షలకు పాడగా నేడు పి.వెంకట లక్ష్మీ రూ.7.75 లక్షలకు దక్కించుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది పంచాయతీకి వేలం పాటల ద్వారా ఆదాయం అమితంగా పెరిగింధని పంచాయతీ ఈఓ ప్రభాకర్ రావ్ తెలిపారు. సీఐ రవి శంకర్ రెడ్డి, హొలగుంద ఎస్ ఐ దిలీప్ కుమార్ పోలీసు సిబ్బంది వేలం పాటలకు బారీ బందోబస్తును నిర్వహించారు.



## సంతెబిదనూరులో కార్డెన్ సర్చ్

**హిందూపురం మార్చి 26సూర్య న్యూస్** హిందూపురం రూరల్ మండలం సంతేబినూరు గ్రామంలో రూరల్ సీఐ ఆంజనేయులు ఆధ్వర్యలో బుధవారం ఉదయం కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ద్విచ్రవాహనాలు రికార్డులు పరిశీలించి సైబర్ నేరాలు,వాహన చట్టాలు,మహిళపై జరుగుతున్న నేరాల గురించి శక్తి యాప్ యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజల కు వివరించారు.తదితర వాటిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లొ హిందూపురం రెడవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరీం బాషా, పోలీస్ సిబ్బంది, సంతెబిదనూరుగ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నతాధికారులు తమకు న్యాయం చేయాలి

**ప్రొద్దుటూరు మార్చి 26 సూర్య న్యూస్** ఉన్నతాధికారులు తమకు న్యాయం చేయాలని పట్టణానికి చెందిన ఎం. ఓబుళ కొండయ్య, సావిత్రి దంపతులు కోరారు. బుధవారం వారు మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపంలో సావిత్రికి పసుపు కుంకుమల క్రింద అరసెంటు స్థలం పుట్టింటి వారు ఇచ్చారని, ఓబుళ కొండయ్య వృత్తి రీత్యా లారీ డ్రైవర్ కావడంతో ఆ స్థలంలో రూం ఏర్పాటు చేసి అద్దెకు ఇస్తే జీవనానికి ఆసరాగా వుంటుందని రూం వేసి అద్దెకు ఇచ్చామని వివరించారు. కాగా గత ఆదివారం అర్ధరాత్రి ఈ రూం బంజరు స్థలంలో వుందని పంచాయతీ అధికారులు సర్పంచ్ కొని రెడ్డి శివ చంద్రారెడ్డి ఆదేశాల మేరకు తొలగించారని తెలిపారు. అంతకు ముందు ఆర్ అండ్ బి డి. తో పాటు కొత్తపల్లె పంచాయతీ అధికారులను కలిసి ఇది మా స్థలం అని కోర్టు నోటీసులు కూడా అందించడం జరిగింది. దానికి వారు సమాధానం చెబుతూ ఏదైనా మీకు నోటి ఇచ్చి ఆ తర్వాత తొలగిస్తామని చెప్పారన్నారని... కానీ నేడు ఎటువంటి నోటీసులు లేకుండా మాకు విషయం తెలపకుండా అర్ధరాత్రి తొలగించడం ఏమిటి అని అన్నారు. కొత్తపల్లె సర్పంచి శివ చంద్రారెడ్డి అతని అనుచరులు, అధికారులు ఎటువంటి సమాచారం ఇవ్వకుండాతమ రూము తొలగించ డ ము ఎంతవరకు సబబు ఉన్నారు కోర్టు ద్వారా లాయర్ ద్వారా నోటీసు తెచ్చినా ఫలితం లేకుండా పోయిందన్నారు. అంటే విరిగి చట్టం మీద ఏమాత్రం ఘోరం లేకుండా ప్రవర్తిస్తున్నారు తాము జీవనాధారం కోల్పోయామని, కావున కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. లేనిచో మాకు ఆత్మహత్య శరణ్యమని తెలిపారు.



### సమాచార హక్కు చట్టం 2005 ను నిర్లక్ష్యం చేసిన


## తాసిల్దారు కార్యాలయం సమాచార అధికారి

**గుంతకల్లు మార్చి 26 సూర్య న్యూస్ :** సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ అధికారులకు హెచ్చరించిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని సకాలంలో పారదర్శకతతో అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, దరఖాస్తుదారుడు కోరిన సమాచారం తమ శాఖకు చెందినది కాకపోతే ఐదు రోజుల్లోపు ఆయా శాఖలకు బదిలీ చేయాలని, అలా చేయని పక్షంలో సంబంధిత శాఖ అధికారే బాధ్యత వహించాల్సి ఉంటుందని రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ హెచ్చరించిన అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు. గుంతకల్లు పట్టణం మరియు గుంతకల్లు మండలం నందు ఎంతమంది ప్రభుత్వ ఖాజీలు, ఎంత మంది నాయబ్ ఖాజిలు ఉన్నారు, వారిని ఎవరు ఎంపిక చేస్తారో దీనికి సంబంధించిన సమగ్ర వివరాలు నకళ్ళు అందించమని సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం 6(1) ద్వారా దరఖాస్తు చేసుకోగా 30 రోజుల లో సమాచారం అందించవలసిన సమాచార అధికారి నిర్లక్ష్యంగా కనీస స్పందన లేకుండా సమాచార హక్కు చట్టం 2005ను నీరుగారుస్తున్నారు. మండల స్థాయి సమాచార అధికారులకు కనీస అవగాహనే లేకుంటే ఎలా అని సమాచార హక్కు చట్టం కార్యకర్త సార్ల షౌకత్ అలీ మీడియా సమక్షంలో సమాచార అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. సమాచార అధికారులపై జిల్లా కలెక్టర్ వారు తగు శాఖ పరమైన చట్టపరమైన చర్యలు తీసుకుని సమాచార హక్కు చట్టం 2005ను బలోపేతం దిశగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. సమాచార చట్టం 2005 పైన జిల్లా చైర్మన్ అయినటువంటి కలెక్టర్లు కూడా మూడు నెలలకు ఒకసారి చట్టంపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలి. సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు తెలియజేయాలి. సమాచార అధికారులకే అవగాహన లేకుంటే ప్రజలకు అవగాహన ఎలా కల్పిస్తారు.




## డిసిసి అద్యక్షులకు ముందుస్తు రంజాన్ శుభాకాంక్షలు

**హిందూపురం మార్చి 26సూర్య న్యూస్:** స్థానిక సత్య సాయి జిల్లా డిసిసి అద్యక్షులు యం.యచ్. ఇనయతుల్లా,కాంగ్రెస్ పార్టీ హిందూపురం అసెంబ్లీ నియోజక వర్గం కో ఆర్డినేటర్ యం.ఇ.కిఫాయతుల్లాకు స్థానిక నారాయణ విద్యాసంస్థల ఉపాధ్యాయులు బుదవారం ముందుస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉపాద్యాయులు కలిసి యం.యచ్.ఇనాయతుల్లాకి పండ్లు, మిఠాయిలు అందించి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ నెల 31 న దేశ వ్యాప్తంగా ముస్లిమ్ సోదరులు రంజాన్ పర్వదినం జరుపుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.అందుకు డిసిసి అద్యక్షులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ కళాశాల ఏజీఎం కేశవరెడ్డి ,ప్రిన్సిపల్ లక్ష్మణ్, పాఠశాల ఏజీఎం, పాఠశాల ప్రిన్సిపల్, ఏవో ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



## తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన

**హిందూపురం మార్చి 26 సూర్య న్యూస్** పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం హిందూపురం రూరల్ మండలం గోళాపురం గ్రామంలో పంచా యితీ కార్యదర్శి కేంచరాయప్ప ఆధ్వర్యంలో తడి, పొడి, ప్రమాదకర చెత్తపై అవగాహన ప్రజలకు కల్పించారు. పరిసరాల స్వచ్ఛత పతి ఒక్కరి బాధ్యతగా తడి, పొడి చెత్త విడివిడిగా కేటాయించి పారిశుధ్య నిర్వహణ బండ్లు వచ్చినప్పుడు వారికి అందజేయాలని ప్రజ లకు సూచించారు. తడి, పొడి చెత్త సేకరించి డంపింగ్ యార్డులకు తరలించి సేంద్రియ ఎరువులు తయారీకి వినియోగిస్తారన్నారు. పతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత బాధ్యతగా స్వీకరించిన నాడే ఆరోగ్యవంతమైన సమాజంలో జీవించవచ్చున్నారు. ప్రధాన రహదా రులతో పాటు శివారుకు వెళ్లే రహదారులను ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు.ఈ కార్య క్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



### వైకాపా పాలనలో ఆశ వర్కర్ల

## అక్రమ నియామకం

**నంద్యాల మార్చి 26 సూర్య న్యూస్** వైకాపా పాలనలో అక్రమంగా అడ్డదారిలో కొత్తపల్లే ఆశా వర్కర్ నియామకము వి హెచ్ ఎస్ ఎన్ సి కమిటీ చైర్మన్ గా కొత్తపల్లె సర్పంచ్ నారాయణ ఉండగా అతనికి తెలియకుండా తప్పుడుగా ఉపసర్పంచ్ తో ఒక కమిటీ తీర్మానాన్ని తయారుచేసి ఇతర సభ్యులతో బలవంతంగా సంతకాలు తీసుకుని అడ్డదారిలో విమల అనే ఆమెను కొత్తపల్లె ఆశా వర్కర్ గా నియామకం. ప్రభుత్వం నుండి అక్రమంగా డబ్బు కాజేసిన ఆశా వర్కర్ తర్వాత ఈ విషయం తెలుసుకొని కొత్తపల్లె సర్పంచ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా అడ్డదారిలో నియామకమైన ఆశ వర్కర్ విమలను విచారణ జరిపించి తొలగించటం జరిగినది. ఈ విషయములు తెలియని కొంతమంది యూనియన్ వారు అసలు విషయం తెలుసుకోకుండా సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్టు వార్తలు రాస్తూ ఉన్నారు. సోషల్ మీడియాలోతప్పుడు వార్తలు వ్రాస్తున్నా వారి పై చర్యలు తీసుకోనుటకు కొత్తపల్లి చైర్మన్ సర్పంచ్ బి హెచ్ ఎస్ ఎన్ సి కమిటీ చైర్మన్ నారాయణ గారు పోలీసులకు ఫిర్యాదు చేసి తగిన చర్యలు తీసుకొనవలనని కోరుటకు సిద్ధమయ్యారు.



# పార్టీ కోసం పట్టుదలగా పనిచేద్దాం

### టిడిపి కార్యకర్తలకు కాలవ పిలుపు

**రాయదుర్గం మార్చి 26 సూర్య న్యూస్** గుమ్మఘట్ట మండల కేంద్రంలో ప్రజలకు జవాబుదారీగా ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేద్దామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. గుమ్మఘట్ట మండల కేంద్రంలో బుధవారం ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్ ఐదేళ్ల పాలనలో మనతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. వారు రాష్ట్రాన్ని అన్ని విధాలా దివాళా తీయించారన్నారు. ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించారన్నారు. తనపైనే 22 అక్రమ కేసులు పెట్టారని గుర్తుచేస్తూ, ఎవరిపై ఎన్ని కేసులున్నాయని ప్రశ్నించారు. సమావేశంలో పాల్గొన్నవారిలో చాలా మంది తమపై కేసులున్నాయని తెలియచేసారు. జగన్ దుష్ట పాలనతో ప్రతిపక్షాలతో పాటు ప్రజలు పూర్తిగా విసుగు చెందరన్నారు. అందుకే గతంలో ఏపార్టీకి ఇవ్వనన్ని భారీ సీట్లుతో మనకు అధికారాన్ని ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రావడం, చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావడంతో రాష్ట్రంలో పరిస్థితులు క్రమంగా ఒక్కోటి చక్కబడుతున్నాయన్నారు. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తనకున్న పాలనాభవంతో చంద్రబాబు తిరిగి ఊపిరి పోస్తున్నారని వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలల కావస్తోందని తెలిపారు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో సతమతమవుతున్న రాష్ట్రం నెమ్మదిగా ప్రగతివైపు నడుస్తోందన్నారు. ఈ కష్టకాలం నుండి ఆర్థిక పరిస్థితి మెరుగుకావడానికి మరికొంత సమయం పట్టవచ్చన్నారు. గతంలో మనం వేగంగా పనిచేయడంతో పాటు అధికారులతోను అదేవిధంగా పనిచేయించామన్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే ప్రస్తుతం కాస్త వేగం తగించడం జరిగిందన్నారు. అధికారుల్లోనూ అదే విధమైన వైఖరి అగుపిస్తోందన్నారు. తొలి ఏడాది కాస్తా కష్ట కాలం నడుస్తున్న.వచ్చే ఏడాది నుండి మరింత వేగంగా పనిచేయాల్సి వస్తుందని గుర్తుచేశారు. ప్రజల అవసరాల కొసం అందరం కలసికట్టుగా పని చేయాలని సూచించారు. కష్ట కాలంలో పార్టీ కోసం పనిచేసిన ఏ ఒక్కరిని మరవమన్నారు. జగన్ పాలనలో హింసకు గురైన వారిని తప్పక ఆదుకుంటామన్నారు. వారి అవసరాలు ఏమిటో తెలుసుకొని పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ పెడతామన్నారు. పార్టీ కోసం, ప్రజల కోసం బేషజాలకు పోకుండా కలసి పని చేయాలని కోరారు. నేతల మధ్య ఎదురైయ్యే చిన్నచిన్న సమస్యలను పెద్దవిగా చేసుకోకుండా సర్దుబాటు ధోరణితో ముందుకు కదలాలని సూచించారు. మనసు పెద్దాదైతే.సమస్య చిన్నదవుతుందన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారికి ఏ ఆపద వచ్చినా స్థానిక నేతలు తగిన ఓదార్పు నివ్వాలన్నారు. పెద్ద మనసుతో వారికి స్వాంతన చేకూర్చాలన్నారు. మీ స్థాయిలో వీలైనంత మేరకు వాటికి పరిష్కారం సూచించాలన్నారు. ఒకవేళ స్థానిక నేతల ద్వారా పరిష్కారం లభించకపోతే మండల స్థాయి నేతల దృష్టికి తీసుకెళ్లాలని తెలియచేసారు. వారితోను సమస్య పరిష్కారం కాకపోతే తన దృష్టికి తేవాలన్నారు. ప్రజలకు ప్రభుత్వం ద్వారా అవసరమైన పనులు చేయడం ఎంత ముఖ్యమే కార్యకర్తల సమస్యలపై పార్టీ పరంగా పనిచేయడం అంతే ముఖ్యమన్నారు. వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక పరమైన ఇబ్బందుల నుండి బయట పడటానికి కృషి చేస్తామన్నారు. నిధుల కొరత నుండి క్రమంగా అభివృద్ధి వైపు పయనిస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికే పూర్తి స్థాయిలో పనిచేస్తానన్నారు. తనతో పాటు అధికారులు, ప్రభుత్వ సిబ్బంది కూడా కష్టించి పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. వెనుకపడ్డ మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకొనే బాధ్యత మనపైనే ఉందని గుర్తుచేశారు. మరో ఏడాదిలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్న నేపత్యంలో పార్టీ కోసం ఇప్పటి నుండే ఎంతో శ్రమించాల్సి ఉంటుందన్నారు. నియోజకవర్గ పునర్విభజనకు కసరత్తు జరుగుతోందన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే స్థానాల సంఖ్య 225కు పెరగవచ్చన్నారు. రాయదుర్గం నియోజకవర్గ రూపురేఖలు కూడా కొంతమేర మారవచ్చారన్నారు. ఏది జరిగిన పార్టీ ప్రతిష్ట పెంచటానికి ప్రతి ఒక్కరు శ్రామిద్దామన్నారు.






# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**యాడికి మార్చి 26 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని జామియా మసీదులో తాడిపత్రి జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్, మండల ఉపాధ్యక్షులు జాకీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్, జనసైనికులు పప్పు వెంకటేష్, మధు ఆచారి, కోడిమని కిషోర్, కోడి శేఖర్ పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

**గార్ల-బయ్యారం సీఐ బి.రవికుమార్**



**మహబూబాబాద్ మార్చి 26 సూర్య న్యూస్:-** బయ్యారం మండలం కి చెందిన ఒక వ్యక్తి గంజాయి సేవిస్తున్నాడు అనే నమ్మదగిన సమాచారం మేరకు బయ్యారం ఎస్ఐ తన సిబ్బందితో తన ఇంటికి వెళ్లి ఇద్దరు పంచుల సమక్షంలో గంజాయి సేవిస్తున్నాడు. అతన్ని ఇంటిగ్రేటెడ్ ఈ- జెడ్ యూరిన్ టెస్ట్ చేయగా తనకి గంజాయి సేవిస్తున్నట్టు పాజిటివ్ రావడంతో అతన్ని ప్రశ్నించగా తాను హైదరాబాదులో కాలేజీలో చదువుతున్న సమయంలో గంజాయి కి అలవాటు పడి కాలేజీ మానేసి బయ్యారం వచ్చి మహబూబాబాద్ గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుండి కనుగోలు చేసుకుని సేవిస్తున్నానని పంచుల సమక్షంలో చేసిన నేరమును ఒప్పుకున్నాడు. బయ్యారం ఎస్ఐ ఫిర్యాదు మేరకు గార్ల బయ్యారం సీఐ బి. రవికుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు. గార్ల బయ్యారం చుట్టుపక్కల గ్రామాల్లో ఎవరైనా గంజాయి సేవించడం కానీ కొనుగోలు చేయడం కానీ అమ్మడం గాని చేస్తే గంజాయి టెస్ట్ కిట్ ద్వారా టెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

# ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక

**పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ:మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ**






**ప్యాపిలి మార్చి 26 సూర్య న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. పట్టణంలోని జామియా మసీదులో బుధవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు సోదరభావంతో మెలగాలన్నారు. అంతకుముందు పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందించారు. అదేవిధంగా ముస్లిం సోదరులు మస్తాన్ ఖాన్, మాబు సాహెబ్, జహంగీర్, హసేన్ నూతన ఈద్గాకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని సుజాతమ్మకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకుడు ఖాజా పీర్, గడ్డం అంకిరెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ముక్కంటి హుండీ ఆదాయం

# రూ.2.58కోట్లు

**శ్రీకాళహస్తి మార్చి 26 సూర్య న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.2,58,89,511 వచ్చింది. ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో



బుధవారం హుండీ ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా పైఆదాయంతో పాటు 132.2గ్రాముల బంగారం, 714.3కిలోల వెండి, 193 నోట్లు విదేశీ కరెన్సీ వచ్చింది. ఈ ఆదాయం గత నెల 13వ తేదీ నుంచి 41రోజుల వ్యవధిలో వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.


## హుండీ లెక్కింపులో


# మహిళ చేతివాటం

**శ్రీకాళహస్తి మార్చి 26సూర్య న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో బుధవారం జరిగిన హుండీ లెక్కింపులో తిరుపతికి చెందిన లావణ్య అనే మహిళ చేతివాటం ప్రదర్శించింది. నగదు లెక్కిస్తూ... రూ.98,500 కాజేసింది. ఈమె బయటకు వెళ్లే సమయంలో ఆలయ భద్రతా సిబ్బంది తనిఖీ నిర్వహించగా... నగదు కాజేసిన విషయం బయట పడింది. చీరాలకు చెందిన భ్రమరాంబ సేవా సమితి ఆధ్వర్యంలో తిరుపతికి చెందిన లావణ్య శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో సేవలు అందిస్తోంది. భ్రమరాంబ సేవా సమితి సభ్యుల సేవలను కూడా హుండీ ఆదాయం లెక్కింపు విధుల్లో ఆలయం వారు వినియోగించుకుంటున్నారు. ఇదే అదనుగా లావణ్య తన చేతివాటం ప్రదర్శించింది. అయితే భద్రతా సిబ్బంది నిఘాతో ఈమె దొరికి పోయింది. ఈ ఘటనపై ఆలయ అధికారులు శ్రీకాళహస్తి ఒకటవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో లావణ్యను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. ఈ ఘటన శ్రీకాళహస్తిలో చర్చనీయాంశంగా మారింది. గురుదక్షిణామూర్తి సన్నిధిలో నిఘా కెమెరాల నీడన కాకుండా... పాత ఈవో కార్యాలయంలో హుండీ ఆదాయం లెక్కించడం వలన ఈ ఘటన చోటు చేసుకుందని భక్తులు అభిప్రాయపడుతున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను...

# లబ్ధిదారులకు పంపిణీ చేసిన బత్తుల వెంకటలక్ష్మి







**తూర్పుగోదావరి /సీతానగరం మార్చి 26 సూర్య న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును అందజేసిన జనసేన పార్టీ నియోజవర్గ కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి చేతుల మీదగా లబ్ధిదారుల చెక్కులు పంపిణీ చేశారు. సీతానగరం మండలం ఉండేశ్వరపురం గ్రామానికి చెందిన అత్తి నాగజ్యోతికి 1,62,045/- రూపాయలు అలాగే మిర్తిపాడు గ్రామానికి చెందిన చిట్టూరి వెంకటరమణ కి రూ.30,000/- మిర్తిపాడు గ్రామానికి చెందిన పాలమూరి సత్యనారాయణ కి రూ.30,786/- ముగ్గళ్ల గ్రామానికి చెందిన తెమ్మనబోయిన శివ కుమార్ కి రూ.2,01,332/-, ముగ్గళ్ల గ్రామానికి చెందిన రుద్రం వరలక్ష్మి కి రూ.93,403/-, రఘుదేవపురం గ్రామానికి చెందిన యాట్లం వీర కృష్ణ కి రూ.51,310/-, రఘుదేవపురం గ్రామానికి చెందిన గోనబోయిన శేషాద్రి కి రూ.45,296/-, రఘుదేవపురం గ్రామానికి చెందిన అడ్డాల లలితా భవాని కి రూ.20,867/-, చిన్నకొండెపూడి గ్రామానికి చెందిన కర్రి రామకృష్ణ కి రూ.97,373/- రామచంద్రపురం గ్రామానికి చెందిన కొప్పిశెట్టి శ్రీహరి కి రూ.69,900/-, పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన నూతంగి పద్మావతి కి రూ.35,000/-., నల్లగొండ గ్రామానికి చెందిన ముర అశోక్ కి రూ.1,09,660/-. 12 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

# జన్మదిన వేడుకలు





**వేంపల్లి మార్చి 26సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం మాజీ ఎంపీటీసీ జీ.వి రమణ ,ఆధ్వర్యంలో వేంపల్లి పట్టణ లోని స్థానిక గండి రోడ్డులోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు వేంపల్లి లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రకాలువ ముంపు వల్ల నష్టపోయిన

# రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ

**రాజమహేంద్రవరం/నిడదవోలు మార్చి 26 సూర్య న్యూస్:** ఎర్రకాలువ ముంపు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ విడుదలకు లైన్ క్లియర్ అయిందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.



బుధవారం వెలగపూడి సెక్రటేరియట్ 5వ బ్లాక్ లో రెండవ రోజు జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో భాగంగా సంబంధిత సమస్యను మంత్రి కందుల దుర్గేష్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖ అధికారులను పిలిచి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి దుర్గేష్ ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే రెండు మూడు పర్యాయాలు మంత్రి దుర్గేష్ కేబినెట్ దృష్టికి ఇన్ ఫుట్ సబ్సిడీ అంశం తీసుకెళ్లగా సీఎం సుముఖత వ్యక్తం చేశారని, వివిధ కారణాల వల్ల ఆర్థిక శాఖలో సంబంధిత ఫైల్ క్లియరెన్స్ కు జాప్యం జరిగిందన్నారు. అయినప్పటికీ నేడు కలెక్టర్ల సదస్సులో సంబంధిత అంశాన్ని మంత్రి కందుల దుర్గేష్ మరోసారి ఈ అంశం ప్రస్తావించగా సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే సమస్యకు చెక్ పెట్టారని తెలిపారు. 2024 జులై నెలలో సంభవించిన భారీ వర్షాలు, విపత్తు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇప్పటికే ఇన్ ఫుట్ సబ్సిడీ ప్రకటన చేశామని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో...

# ప్రజా సమస్యల పరిష్కారం

**నేటి ప్రజా దర్బార్ లో 41 అర్జీలు**

**ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం ఎమ్మెల్యే శిరీష విజయ భాస్కర్**

**రంపచోడవరం మార్చి 26 సూర్య న్యూస్:** ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం గౌరవ ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ మఠం విజయభాస్కర్ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజక వర్గం నుంచి పలు ప్రాంతాల ప్రజలు వచ్చి వారి యొక్క సమస్యలను శాసనసభ్యులు శిరీష విజయభాస్కర్ కి వినతులు నేరుగా అందించారు. ఈ సందర్భంగా శిరీష విజయ భాస్కర్ మాట్లాడుతూ ఇకనుంచి ప్రతి బుధవారం ప్రజా సమస్యలపై ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. నేటి ప్రజా దర్బార్ లో 41 వినతులు రాగా ప్రతి దరఖాస్తు ను పరిశీలించి,





వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గం చూపుతామని పేర్కొన్నారు. అదేవిధంగా ఇకనుంచి ప్రజా సమస్యలపై వచ్చే ప్రతి దరఖాస్తుదారులు వారి యొక్క దరఖాస్తుకీ వారి యొక్క ఆధార్ కార్డు జోడించి తీసుకుని రావాలని కోరారు. ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామస్తులు రోడ్డు సౌకర్యం, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, పట్టుచీర గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణం చేపట్టాలని, రంపచోడవరం మండలం దబ్బ వలస గ్రామస్తులు రేషన్ డిపోను మంజూరు చేయాలని, వి ఆర్ పురం గ్రామానికి చెందిన ముత్యాల లక్ష్మి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కావాలని, పెద్ద గెద్దాడ గ్రామస్తులు చెక్ డ్యాం నిర్మాణం ఇలా పలు సమస్యలపై వినతులను అందిచారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్, రంపచోడవరం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, ఎటపాక టిడిపి మండలం అధ్యక్షులు పుట్టి రమేష్,మాజీ మండల అధ్యక్షులు అడబాల బాపిరాజు,వై నిరంజనీదేవి, బాపన్న దొర తదితరులు ఉన్నారు.

# ఎవరు డైరెక్షన్ చేస్తున్నారో ఎవరు యాక్షన్ చేస్తున్నారో ప్రజలందరికీ తెలుసు

**వైయస్ వివేకా పీఏ కృష్ణారెడ్డి**

**పులివెందుల మార్చి 26 సూర్య న్యూస్:** అవినాష్‌రెడ్డి డైరెక్షన్ కృష్ణారెడ్డి యాక్షన్ అట ఎవరు డైరెక్షన్ చేస్తున్నారో ఎవరు యాక్షన్ చేస్తున్నారో ప్రజలందరికీ తెలుసని మాజీమంత్రి వైయస్ వివేకానంద రెడ్డి పీఏ కృష్ణారెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలోని స్థానిక వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్ నందు బుధవారం వివేకా పీఏ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈరోజు పత్రికల్లో వచ్చిన కొన్ని వార్తలు చూశాను అసలు అలాంటి రాతలు ఎలా రాయాలనిపిస్తోందో అర్థం కావడం లేదని అన్నారు. అవినాష్‌రెడ్డి డైరెక్షన్ కృష్ణారెడ్డి యాక్షన్ అట ఎవరు డైరెక్షన్ చేస్తున్నారో ఎవరు యాక్షన్ చేస్తున్నారో ప్రజలందరికీ తెలుసని వివేకా హత్య సమయంలో లెటర్ దొరికితే నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డికి చెప్పాను ఆయన దానిని దాచిపెట్టమని చెబితే అలా చేస్తే సమస్య అవుతుందని చెప్పా కానీ నేను చెప్పినట్లు చేయమన్నాడని పేర్కొన్నారు. లెటర్ దాచిపెట్టమని చెప్పిన రాజశేఖరరెడ్డి మాత్రం బాగానే ఉన్నాడు. దానిని దాచిన నేను మాత్రం ఇబ్బందులు పడాలా అంటూ ప్రశ్నించారు. ఇప్పుడొచ్చి వాళ్లు నీతులు నీతులు మాట్లాడుతున్నారు ఇలాంటివి ఈ పత్రికలు రాయవు. డీటీసీలో నన్ను తీవ్రంగా కొట్టి హింసించారు. వివేక హత్య నర్రెడ్డి రాజశేఖరరెడ్డి చేశాడా అని నన్ను అడగడం, కొట్టడమే అక్కడ పని కొద్ది రోజులకు నన్ను రిమాండ్‌కు పంపారని అన్నారు. సీబీఐ వాళ్లు కేసు టేకప్ చేశాకా వాళ్లకు నేను అన్ని విషయాలు చెప్పి సహకరించాను. 03.03.2021 తేదీన ఢిల్లీ నుంచి సీబీఐ అధికారులు నోటీసులు పంపారని డిల్లీలో సీజీఎస్ కాంప్లెక్స్‌లో సీబీఐ కార్యాలయంలో హాజరుకావాలని చెప్పారని అలా పిలుస్తారని నర్రెడ్డి రాజశేఖరరెడ్డి ముందే నాతో అన్నాడని తెలిపారు. అంటే వాళ్లకు ముందే అంతా తెలుసు తెలియనట్లు నా వద్ద డ్రామా ఆడారు. నేను ఢిల్లీ వెళ్లడానికి కావాల్సిన ఫ్లైట్ టికెట్ కూడా నర్రెడ్డి రాజశేఖరరెడ్డే తీసిపెట్టాడని పేర్కొన్నారు. సునీత, నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, రాంసింగ్‌లు నన్ను బెదిరించలేదని ఆధారాలు చూపండి. రాంసింగ్ నన్ను కొట్టలేదని ఆధారాలు చూపండి. నన్ను కొట్టలేదని మీరు ప్రమాణం చేస్తారా అని నిలదీశారు. రాంసింగ్ నన్ను కొట్టేలేదని ఇప్పుడు మాట్లాడుతున్నాడు. నా కొడుకుల ముందే నన్ను కొట్టింది మర్చిపోయాడా నన్ను అప్రూవర్‌గా మార్చడానికి ఫోన్లో ఒక సారి మాట్లాడాడని అన్నారు. నేను ఒప్పుకోకపోతే నా కొడుకుల ముందే నన్ను భయంకరంగా కొట్టి పంపాడు. ఢిల్లీలో, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో కూడా కొట్టాడని నేను చెప్పింది తప్పు అని ఎక్కడైనా వాళ్లను ప్రమాణం చేయమనండి. నేను భగవద్గీత అయినా పట్టుకుంటా బైబిల్ అయినా పట్టుకుంటా వాళ్లు ఏ చర్చిలో ప్రమాణం చేయమన్నా చేస్తానని తెలిపారు. నేను ఢిల్లీ వెళ్లడానికి డబ్బులు కూడా నా ఎకౌంట్లో వేశారు. నెలరోజులు ఢిల్లీలో చిత్ర హింసలు పెట్టిన తర్వాత రిటన్ టికెట్ కూడా నర్రెడ్డి రాజశేఖరరెడ్డే పెట్టాడని అన్నారు. ఏదైనా ఉంటే నిజాన్ని నిర్భయంగా ఒప్పుకోవాలి. ఎవర్నో బలి చేయడానికి మరో మనిషిని బలిచేస్తారా అని అన్నారు. నన్ను బెదిరించారని, కొట్టారని పోలీసులకు, ఎస్పీకి ఫిర్యాదు చేస్తే



పట్టించుకోలేదని అందుకే నేను పులివెందుల కోర్టులో ప్రైవేటు కంప్లైంట్ వేశానని పేర్కొన్నారు. ఆ కేసులో అప్పటి సీఐ రాజు మా ఇంటికి రెండు సార్లు వచ్చి 20 పేజీల స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారని చివరికి నన్ను ఒప్పించమని నా కొడుకును కూడా ఇబ్బంది పెట్టారని అన్నారు. నేను వెళ్లి సునీతతో మాట్లాడితే నాపై మండిపడ్డారని ఆ రోజు నేను వాళ్లు చెప్పినట్లు ఒప్పుకోకపోతే సునీత అన్నమాటలపై నాకు అనుమానం ఉందని కృష్ణారెడ్డి ఒప్పుకోకపోతే నువ్వు జైలుకు పోతావ్ అని తన ముందే భర్తను సునీత అన్నదని అన్నారు. నాకు ఏదైనా జరిగితే నర్రెడ్డి సునీత, రాజశేఖరరెడ్డి, శివప్రకాశ్‌రెడ్డిలే బాధ్యులని సునీత నేను వేసిన కేసుపై హైకోర్టుకు వెళితే తిరస్కరించారు. దీంతో సుప్రీం కోర్టుకు వెళ్లింది. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం ఉందని చంద్రబాబు, హెూంమంత్రి అనితతో మాట్లాడుకుని ఇలా చేస్తున్నారని అన్నారు. ఎలాగైనా నేను పెట్టిన కేసును కొట్టేయించుకోవాలని వాళ్ల చుట్టూ తిరుగుతోందని అవినాష్‌రెడ్డితో నేను మాట్లాడినట్లు ఎవరైనా ఆధారం చూపమనండి. పత్రికల్లో ఇష్టమొచ్చినట్లు రాయడానికి ఎవరు మీకు అధికారం ఇచ్చారని అన్నారు.